తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ| జనగాం |ములుగు నిర్మల్ |మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
బుధవారం
24 సెప్టెంబర్ 2025
పేజీలు : 08

# ఆదివాసీలు ఈ దేశానికి మూలవాసులు

- ఆదివాసీల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోంది
- పోరాటానికి, పౌరుషానికి స్ఫూర్తి సమ్మక్క, సారలమ్మలు
- సమ్మక్కసారలమ్మ ఆశీర్వాదంతో ప్రజాప్రభుత్వం ఏర్పడింది
- రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి



**ములుగు ప్రతినిధి, సెప్టెంబర్ 23(జనంసాక్షి):** ఆదివాసీలు ఈ దేశానికి మూలవాసులని, ఆదివాసీల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం ములుగు జిల్లా ఎస్ఎస్ తాడ్వాయి మండలం మేడారం కు హెలికాప్టర్ లో 12 గంటల 27 నిముషాలకు చేరుకున్న రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి లకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, ఎస్సీ, ఎస్టీ, గిరిజన సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సిరిసిల్ల రాజయ్య రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్, మహబూబాబాద్, వరంగల్ పార్లమెంటు సభ్యులు పోరిక బాలరాం నాయక్, డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్సీలు, శాసన సభ్యులు, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఎస్పీ శబరిష్, పుష్ప గుచ్చాలు ఇచ్చి ఘన స్వాగతం పలికారు. హెలిపాడ్ నుండి కమాండ్ కంట్రోల్ రూం ప్రాంగణంలో ముఖ్య మంత్రి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. గిరిజన కొమ్ము కోయ నృత్యంతో, గిరిజన సంప్రదాయం ప్రకారం గద్దెల వద్దకు సీఎం కు ఘన స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ అమ్మవార్లకు 68 కేజీల నిలువెత్తు బంగారం సమర్పించి, శ్రీ సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను, దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మేడారంలో గిరిజన సంక్షేమ శాఖ, దేవాదాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలోరాష్ట్ర మంత్రులు, సీనియర్ అధికారులు, పూజారులతో సమీక్ష నిర్వహించారు.

వార్త మెయిన్ 1లో

# కొప్పూరులో సమస్య పరిష్కారం

- జనం సాక్షి కథనానికి అధికారుల స్పందన





**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 23 (జనం సాక్షి):** జనం సాక్షి దినపత్రికలో ప్రచురితమైన కథనానికి అధికారులు వెంటనే స్పందించారు.ప్రజల సమస్యలను పరిష్కరించడంలో జనం సాక్షి ముందుందని గ్రామస్థులు అభినందనలు తెలిపారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని కొప్పూరు గ్రామంలో వాటర్ ట్యాంక్ చుట్టూ గడ్డి పెరగడం, నీరు నిల్వ ఉండడం వల్ల దుర్వాసనతో పాటు పరిశుభ్రత లోపం ఏర్పడిన విషయాన్ని జనం సాక్షి సోమవారం ఎడిషన్‌లో కథనంగా ప్రచురించింది. ఈ విషయంపై మండల అభివృద్ధి అధికారి ఎంపీడీఓ వీరేశం,గ్రామ ప్రత్యేక అధికారి నయాబ్ తహశీల్దారు సూర్య తక్షణమే స్పందించారు.ట్యాంక్ చుట్టూ నీరు నిలవకుండా పైపులు వేయాలని మంగళవారం ఆదేశాలు జారీ చేశారు.గ్రామ కార్యదర్శి ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది కార్మికుల ద్వారా ట్యాంక్ ముందు దిమ్మె కట్టించి నిల్వ నీటిని పైపుల ద్వారా డ్రైనేజ్ కాలువలకు మళ్లించారు.అలాగే పరిసరాలను శుభ్రం చేశారు. దీంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ తమ సమస్యను వెలుగులోకి తీసుకొచ్చిన జనం సాక్షికు ధన్యవాదాలు తెలిపారు.



## కడియం శ్రీహరి దమ్ముంటే
# రాజీనామా చేసి గెలవాలి

- అభివృద్ధి కోసం కాదు, బిడ్డ కోసం కాంగ్రెస్ లో చేరిన కడియం
- మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య

**లింగాల ఘణపురం, సెప్టెంబర్ 23 ( జనం సాక్షి ) :** రాజ్యాంగంపై ఏమాత్రం గౌరవం ఉన్నా కడియం శ్రీహరి దమ్ముంటే రాజీనామాచేసి గెలవాలని తెలంగాణరాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటి కొండ రాజయ్య అన్నారు. ఊరూరుకి బిఆర్ఎస్ అభి వృద్ధి సంక్షేమ ఫలాలు, ఇంటింటికి కెసిఆర్ అభివృద్ధి పథకాలు కార్యక్రమంలో భాగంగా మండలంలోని మందోని గూడెం, కళ్లెం, మాణిక్యపురం, ఏనే బావి, సిరిపురం, జీడికల్,రామచంద్రాపురం,నాగారం గ్రామా లలో మాజీ ఎమ్మెల్యే రాజయ్య పర్యటించారు. అనం తరం నాగారం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాజయ్య మాట్లాడుతూ రాజ్యాంగానికి, ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా ఎమ్మెల్యేపదవిలో కొన సాగుతున్న కడియం శ్రీహరి రాజీనామా చేయాలని అన్నారు.కడియం శ్రీహరికి రాజకీయ చరిత్ర ఉన్న,ఈ రోజు ఏ పార్టీలో ఉన్నాడొ చెప్పడానికి మతిస్థిమితం లేని మాటలు మాట్లాడుతున్నాడని అన్నారు. గ్లోబల్ ప్రచారంచేసుకోవడంలో కడియం శ్రీహరి దిట్టఅన్నారు. గత ప్రభుత్వం చేసిన అభివృద్ధి నియోజకవర్గంలో కనిపిస్తుందని,21 నెలల కాంగ్రెస్ పాలనలో నియోజక వర్గప్రజలకు కడియం శ్రీహరి చేసింది ఏమీ లేదన్నారు. ఇంటిగ్రేడ్ స్కూళ్లకు తట్ట మట్టి కూడా తీయలేదని, కొత్తగా ఏర్పడ్డ మున్సిపాలిటీ కి నిధులు కూడా రాలేద న్నారు.ఇక కడియం శ్రీహరి ఏమి చేయలేక, మరోసారి పోటీ చేయనని చేతులెత్తేసారన్నారు. దమ్ముంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామ చేసి మాట్లాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండ లపార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్,ఏదునూరి వీరయ్య, గండి యాదగిరి, చిట్ల ఉపేందర్ రెడ్డి,చౌదర్పల్లి శేఖర్, చేవెళ్ల సంపత్, ఉడుగుల భాగ్యలక్ష్మి, గోరిగే మదర్, రేగు శ్రీశైలం,ఆంజనేయులు, విష్ణ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టీ జాబితా నుండి లంబాడీలను తొలగించే వరకు ఉద్యమిస్తాం

- ఆదివాసీ సంక్షేమ పరిషత్ జాతీయ అధ్యక్షులు దాట్ల నాగేశ్వర్ రావు
- తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు ఈసం సుధాకర్



**గుడూరు (జనంసాక్షి) :** ఎస్టీ జాబితా నుండి లంబాడీలను తొలగించే వరకు ఆదివాసి సంఘాలు కలసికట్టుగా ఉద్యమిస్తామని ఆదివాసి సంక్షేమ పరిషత్ జాతీయ అధ్యక్షులు దాట్ల నాగేశ్వర రావు, తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు ఈసం సుధాకర్ అన్నారు. గూడూరు మండల కేంద్రంలో మంగళవారం ఆదివాసి ప్రజా సంఘాల సమావేశం జరిగినది.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఆదివాసీ సంక్షేమ పరిషత్ జాతీయ అధ్యక్షులు దాట్ల నాగేశ్వర రావు,తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు ఈసం సుధాకర్ హాజరైనారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్టీ జాబితా నుండి లంబాడీలను తొలగించాలని సుప్రీంకోర్టు నోటీసు పంపిన,దానికి రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు తక్షణమే తిరిగి నివేదికలను పంపించాలని,అందుకు రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు చొరవ చూపాలని,లేదంటే ఆదివాసి ప్రజాసంఘాల ఉద్యమాలు ఉధృతం చేస్తామని అన్నారు.మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో త్వరలోనే జరగబోయే ర్యాలీ,బహిరంగ సభల తేదీలను ప్రకటిస్తామని,లంబాడీలు ఆదివాసి ప్రజాప్రతినిధులపై,సంఘాలపై నాయకులపై సమాజంను కించపరిచే విధంగా అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తు, లంబాడీ లను ఎస్టీ జాబితా నుండి తొలగించే వరకు ఆదివాసి పోరాటాలు కొనసాగుతాయని అన్నారు.

### ఏజెన్సీ ఉద్యోగాల్లో చట్టం చేయాలి.

తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు ఈస ఈసం సుధాకర్ మాట్లాడుతూ లంబాడిలను ఎస్టీ జాబితాను తొలగించాలని,5వ షెడ్యూల్ ఏజెన్సీ ప్రాంతంలోని 29 ప్రభుత్వ శాఖలలోని ప్రత్యేక ఉద్యోగ నియామక జీవోలు ఉన్నాయని,ఆ జీవోలను కలిపి ఏజెన్సీ ఉద్యోగాల చట్టం చేయాలని,గత పది సంవత్సరాల నుండి ఎన్నో ఉద్యోగ నియామకాలు జరుగుతున్నప్పటికీ షెడ్యూల్ ఏజెన్సీ ప్రాంతంలో ఉద్యోగాలు రాక ఆదివాసి యువత అన్యాయానికి గురవుతున్నారని,ఏజెన్సీ ఉద్యోగాల చట్టం చేయాలని రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నామని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలోని ఏజెన్సీ ఉద్యోగాల చట్టంపై ప్రత్యేక అసెంబ్లీ నిర్వహించాలని,ట్రైబల్ అడ్వైజర్ కమిటీ తీర్మానం చేయాలని డిమాండ్ చేస్తూ,పై డిమాండ్లపై మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో త్వరలో ఉద్యమ కార్యచరణ ప్రకటిస్తామని పేర్కొన్నారు.మహబూబాబాద్ జిల్లాలోని గూడూరు,కొత్తగూడ,గంగారం,బయ్యారం,గార్ల , మహబూబాబాద్,కేసముద్రం,మండల కేంద్రాలలో ఈ నెల25 నుండి చైతన్య యాత్రలు జరుగుతాయని, ఈ చైతన్య యాత్రలో వలస లంబాడీల వల్ల కోల్పోతున్న విద్యా,ఉద్యోగ,ఉపాధి, సాంస్కృతి, సాంప్రదాయ, రాజకీయ,ఏజెన్సీ ప్రాంతాల విలువైన భూములు ఖనిజ వనరుల జల్ జంగిల్ జమీన్ హక్కుల కోసం చైతన్యం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ,ఆదివాసి సంక్షేమ పరిషత్ఆ,దివాసి సంక్షేమ పరిషత్,ఆదివాసి సేన, ఆదివాసి ఉద్యోగ సంఘం అయిస్,ఆదివాసి ఉద్యోగ సంఘాల నేతలు,ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర సహాయ కార్యదర్శి,తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు కొంచెం నరసింగరావు,బొల్లి సారయ్య,ఉద్యోగ సంఘం నాయకులు వీరయ్య, సాయిలు, సారయ్య, ఎల్లయ్య, కృష్ణమూర్తి,వీరభద్రం, రమేష్,ఆదివాసి సంక్షేమ పరిషత్ జనార్ధన్, సుధాకర్,తుడుందుందెబ్బ కిరణ్,రామయ్య, ఎర్రయ్య,యాకన్న,మల్లేష్,సాంబయ్య,నరేష్, సునీల్,తదితరులు పాల్గొన్నారు.

# ఏవైఎస్ ఆధ్వర్యంలో ఇన్చార్జ్ ఏపీఎంకు ఘన సన్మానం



చిట్యాల సెప్టెంబర్ 23 (జనంసాక్షి): మండల కేంద్రంలో వెలుగు మహిళా సమైక్య ఏపిఎం ఇన్చార్జిగా గుర్రపు రాజేందర్ నూతనంగా బాధ్యతలు చేపట్టి నందున మంగళవారం అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు జన్నె యుగేందర్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య పాల్గొని మాట్లాడారు. సీసీగా పనిచేస్తూ అంచెలంచెలుగా ఎదుగుతూ ఇన్చార్జ్ ఏపియంగా గుర్రపురాజేందర్ బాధ్యతలు చేపట్టడం అభినందనీయమని తెలిపారు. విధి నిర్వహణ లో ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా, సక్రమంగా నిర్వహించాలని ,రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని కాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏబిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు గోల్కొండ సురేష్, అంబేద్కర్ యువజన సంఘం మండల ప్రచార కార్యదర్శి కట్కూరి రాజు, పుల్యాల సురేష్, ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కోశాధికారి శీలపాక నాగరాజు, నాయకులు పుల్ల ప్రభాకర్, జీడి సురేష్, గుర్రపు రాజమౌళి, భాస్కర్, మైదం మహేష్, గుర్రం తిరుపతి, పాముకుంట్ల చందర్ తదితరులు పాల్గొన్నారు.

# షేక్ ముస్తఫాకు అవార్డు




పరకాల, సెప్టెంబర్ 23 (జనంసాక్షి): పరకాల పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త షేక్ ముస్తఫా కు "వరల్డ్ రికార్డ్ ఆఫ్ ఎక్సలెన్స్" ఇంగ్లాండ్ అవార్డు లభించింది. హర్యానాలో జరిగిన నిఫా ఫౌండేషన్ సిల్వర్ జూబ్లీ వేడుకలలో భాగంగా నిఫా ఫౌండర్ చైర్మన్ డాక్టర్ ప్రీతి పాల్ సింగ్ పన్ను చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. అనాథలకు అన్నదానం, రక్తదానంపై అవగాహన కార్యక్రమాలు, 300కు పైగా రక్త దానాలు, కరోనా సమయంలో బాధితులకు ఇంటికి వెళ్లి నిత్యవసరాలు, మందులు అందించడం వంటి సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా ఈ అవార్డు లభించింది. అవార్డు పట్ల ముస్తఫాను పలువురు అభినందించారు.

## ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

• జీఎస్టీ తగ్గింపు హర్షనీయం



మల్హర్,సెప్టెంబర్23(జనంసాక్షి): జీఎస్టీ పన్నుల తగ్గింపు నిర్ణయం హర్షనీ యం అని పేద, మధ్య తరగతి ప్రజలకు ఊరట కలిగిస్తుందని బిజెపి మం డల పార్టీ అధ్యక్షులు బండ శ్రీకాంత్ పటేల్ అన్నారు. బిజెపి రాష్ట్ర పార్టీ, నియోజకవర్గ ఇంచార్జీ చంద్రుపట్ల సునీల్ రెడ్డి, రాష్ట్ర నాయకులు చల్లా నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం మండలం లోని కొయ్యూర్ ప్రధాన సెంటర్ లో బిజెపి శ్రేణులతో కలిసి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి మాట్లాడారు. తెలంగాణ సాంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగకు రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో కనీస పారిశుద్ధ్య పనులు, విద్యుత్ దీపాలు వెలిగించాలనే ఆలోచన ప్రభుత్వానికి లేదని విమర్శించారు.కారు చీకట్లో ఆడ బిడ్డలు బతుకమ్మ ఎలా జరుపుకుంటారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గంగాధరీ సమ్మయ్య, మహేందర్, పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో పోషణ అవగాహన సూపర్వైజర్ నాగరాణి



మహా ముత్తారం సెప్టెంబర్ 23 (జనంసాక్షి) : అంగన్వాడీ కేంద్రంలో పోషణ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమవారం మండలంలోని వజినే పల్లి. అంగన్వాడీ కేంద్రంలో సూపర్వైజర్ నాగరాణి ఆధ్వర్యంలో పోషణ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ నాగరాణి మాట్లాడుతూ గర్భిణీలు ,బాలింతలు, చిన్నపిల్లలు, కిషోర బాలికలు పోషణ లోపం బారిన పడకుండా ప్రతి అంగన్వాడీ కేంద్రాలలో పోషణ మాసం కార్యక్రమాన్ని అందరితో కలిసి అవగాహన ఉండేవిధంగా నిర్వహిస్తున్నామని అన్నారు. ఆకుకూరలు, పండ్లు,పాలు వంటి పోషక ఆహారం తీసుకోవాలని వారు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ మీ ఇంటి వద్ద మీకున్న చిన్న పాటి స్థలంలో పెరటి తోటలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. పిల్లలకు ప్రతి నెల ఎత్తు బరువు చూడడం జరుగుతుందని అన్నారు. మీ ఊరిలో అంగన్వాడి కేంద్రంలో నిర్వహించే సేవలను వినియోగించుకోవాలని సూచించారు. గర్భిణీలు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి , వెయ్యి రోజుల ప్రాముఖ్యత గురించి వివరించారు. మూడు నుంచి 6లోపు పిల్లలను అంగన్వాడి కేంద్రాల్లో నిర్వహించే ఉచిత స్కూల్ పై తెలియ జేశారు. పిల్లలను తల్లిదండ్రులు సక్రమంగా ప్రతిరోజు అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని సూచించారు. పిల్లల ఆరోగ్యమే మరియు పిల్లల చదివే మీకు పిల్లలకు పెద్ద ఆస్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ నాగరాణి వజినే పల్లి అంగన్వాడీ టీచర్లు అనపర్తి ప్రమీల, కట్ల రామ, ఆశ వర్కర్ నిర్మల, అంగన్వాడి ఆయా భూపెల్లి సుశీల తల్లులు గర్భవతులు పిల్లలు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీల అనుమతులు రద్దు చేయాలి

• ఎంసిపిఐయూ డిమాండ్





బెల్లంపల్లి, సెప్టెంబర్ 23, (జనంసాక్షి): రాష్ట్ర ప్రభుత్వం కార్మిక సంక్షేమ బోర్డుకు ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇచ్చిన అనుమతులను వెంటనే రద్దు చేయాలని ఎంసిపిఐయూ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు బెల్లంపల్లి పట్టణంలోని అసిస్టెంట్ లేబర్ ఆఫీస్ జూనియర్ అసిస్టెంట్ సంతోష్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఈసందర్భంగా ఏఐసీటీయూ రాష్ట్ర అధ్యక్షుడు సబ్బని రాజేంద్ర ప్రసాద్, ఎంసిపిఐయూ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా లేబర్ బోర్డు కార్మికులకు సంబంధించి యాక్సిడెంట్, నార్మల్ డెత్ లకు సంబంధించి ఎంక్వయిరీ (విచారణ) రిపోర్ట్ లేబర్ బోర్డులకు సబ్మిట్ చేయడానికి ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వడం వల్ల కార్మికులకు తీవ్ర అన్యాయం జరగడమే కాకుండా అవినీతి జరిగే ఆస్కారం ఉందని వారు అన్నారు. ప్రైవేట్ కంపెనీలకు సంబంధించి ఏజెంట్లు కార్మికులను తీవ్ర ఇబ్బందులు పెడుతూ డబ్బులు వసూలు చేసే అవకాశాలు ఉన్నాయని, లేబర్ బోర్డు పునారాలోచించి కార్మికుల దృష్టిలో ఉంచుకొని ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇచ్చిన అనుమతులు వెంటనే రద్దుచేసి, పాత పద్ధతిలోనే కొనసాగించే విధంగా చర్యలు తీసుకోవాలని, కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనట్లయితే ప్రజా సంఘాల ఆధ్వర్యంలో లేబర్ బోర్డును ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి అరె పెల్లి రమేష్, షేక్ సర్వర్ , బాలయ్య, నవీన్, రాకేష్ పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి పేదలకు వరం

• ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

చిట్యాల సెప్టెంబర్ 23 (జనంసాక్షి): సీఎం సహాయ నిధి పేదలకు వరమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈ మేరకు మంగళవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని చిట్యాల, టేకుమట్ల మండలాల్లోని పలు గ్రామాలకు చెందిన 80మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ రూ.25లక్షల 70వేల రూపాయల విలువైన చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. అనంతరం ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలవడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. పేద ప్రజలను ఆర్థికంగా ఆదుకునేందుకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుంది. సీఎం సహాయనిధి ద్వారా పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతుందని, ఆపదలో సీఎం సహాయ నిధి ఆపద్బాంధవునిలా ఆదుకుంటుందని అన్నారు. ఖరీదైన వైద్య చికిత్స చేసుకోలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న ఎన్నో కుటుంబాలకు ఈ ఫండ్ ఆసరాగా నిలుస్తుందని, బాధితులు అవసరమైన సమయంలో సీఎం రిలీఫ్ ఫండ్ ను సద్వినియోగ పరచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గాజర్ల అశోక్ ,మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు గూట్ల తిరుపతి, దొడ్డి కిష్టయ్య, చిలుకల రాజకొమురు. మూల శంకర్ గౌడ్, గడ్డం కొమురయ్య, బుర్ర లక్ష్మణ్,దొమ్మేట అనిల్ కుమార్, సర్వ శరత్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.



# ముల్కనూరులో పశువైద్య శిబిరం



భీమదేవరపల్లి సెప్టెంబర్ 23 (జనంసాక్షి): హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి ముల్కనూరు ప్రాంతీయ పశువైద్యశాలలో మంగళవారం గోజాతి గేదజాతి పశువులలో గర్భకోశ వ్యాధుల నిర్ధారణ,చికిత్స కోసం ప్రత్యేక శిబిరం నిర్వహించారు.ఈ శిబిరంలో స్థానిక పశువైద్య సిబ్బందితో పాటు వరంగల్ ప్రాంతీయ పశువైద్య ట్రైనింగ్ సెంటర్ ప్రాంతీయ వ్యాధి నిర్ధారణ కేంద్రం నుండి నిపుణులు,కరీంనగర్ పశుగణాధి సంస్థ ఎగ్జిక్యూటివ్ అధికారి పాల్గొన్నారు. అదనంగా,మామ్నూర్ ట్రైనింగ్ సెంటర్కి చెందిన 25 మంది డాక్టర్లు,స్థానిక గోపాలమిత్రులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని పాడిరైతులు తమ పశువులను శిబిరానికి తీసుకువచ్చి పరీక్షలు చేయించుకోగా నిపుణులు వ్యాధులను గుర్తించి ఉచితంగా మందులు అందజేశారు.శిబిర నిర్వహణకు ఇంటాస్ మ్యాన్కైండ్, నేచురల్ రెమెడీస్ వంటి ప్రముఖ మందుల కంపెనీలు ఔషధాలను ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎస్వీ రెడ్డి,ఏడి డిఎల్డిఏ,కరీంనగర్ డాక్టర్ బాలాజీ, ఏడి.ట్రైనింగ్ సెంటర్ మామ్నూర్ డాక్టర్ నాగమణి,ఏడి డిఎల్.వరంగల్ ప్రత్యేక పర్యవేక్షణ చేశారు.పశువుల ఆరోగ్య సంరక్షణలో ఇలాంటి శిబిరాలు పాడి రైతులకు ఎంతో ఉపయోగకరమని వారు తెలిపారు.

## సాయితేజ జాధవ్ కుటుంబానికి న్యాయం జరగాలి



**నెరడిగొండ సెప్టెంబర్ 23 (జనంసాక్షి):** ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండల నాగల్గొండ గ్రామానికి చెందిన సాయితేజ జాదవ్ హైదరాబాద్ ఘట్కేసర్ లోని సిధార్థ ఇంజనీరింగ్ కళాశాలలో చదువుతున్న విద్యార్థికి ఆదే కాలేజీ సీనియర్ విద్యార్థులు ర్యాగింగ్ చేయడంతో సాయితేజ జాదవ్ వేధింపులు భరించలేక అవమానం తట్టుకోలేక ఇటీవల ఆత్మహత్య చేసుకున్న సాయితేజ కుటుంబాన్ని న్యాయం చేసి నిందితులను శిక్షించాలని లైవ్ జిల్లా అధ్యక్షుడు మహేందర్ జాదవ్ పేర్కొన్నారు. మంగళవారం రోజున ఆయన విలేకరులతో మాట్లాడుతూ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి అధైర్య పడొద్దు,మీకు ప్రజా సంఘాలు అండగా ఉంటాయని ధైర్యాన్ని ఇచ్చాడు.విద్యార్థి కుటుంబానికి తగిన ఎక్సగ్రెసియా చెల్లించాలని బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు.లేనిపక్షంలో లైవ్ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

## రెండవ రోజు భవాని దేవి అవతారంలో దుర్గాదేవి



**స్టేషన్ ఘన్పూర్, సెప్టెంబర్ 23 (జనంసాక్షి) :** మండలంలోని తాటికొండ గ్రామంలో గల శ్రీ కనకదుర్గా దేవి అమ్మవారి దేవాలయంలో శ్రీ దేవి శరన్నవరాత్రి మహెూత్సవముల సందర్భంగా రెండవ రోజు మంగళ వారం శ్రీ భవాని దేవి అవతరంలో దుర్గాదేవి దర్శనమి చ్చారు.ఈ సందర్భంగా అమ్మవారికి పంచామృత అభి షేకం,నిత్యహెూమం,నిత్య పూర్ణాహుతి, కుంకుమార్చన తదితర పూజలు అర్చకుడు జీడికంటి వరుణాచార్య లు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పూజల అనంతరం తీర్థ ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై భవానీ దేవి అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు తీసు కున్నారు. ఈ కార్యక్రమంలో అర్చకుడు జీడికంటి వరుణాచార్యులు,దేవలయ ధర్మకర్తల మండలి సభ్యు డు పండుగ బుచ్చయ్య, భవాని మాల దీక్ష తీసుకున్న సభ్యులు పండుగ రాజేశ్వర్, పండుగ కనకయ్య, పర్శ రాజు, పండుగ రవి,పండుగ సత్తయ్య,పండుగ గణేష్, కుంట రమేష్, శ్రీపతి రాజు, మారపాక నాగరాజు, భక్తులు మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణ దేవి అలంకరణలో అమ్మవారు

- భవాని దీక్ష చేపట్టిన స్వాములకు భిక్ష

**చెన్నారావుపేట, సెప్టెంబర్ 23 (జనంసాక్షి):** అన్నపూర్ణ దేవి అలంకరణలో దుర్గాదేవి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. చెన్నారావుపేట మండల కేంద్రంలోని శ్రీ సిద్దేశ్వర ఆలయం ఆవరణలో ఏర్పాటు చేసిన శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రెండవ రోజు దుర్గాదేవి అమ్మవారిని ఆలయ అర్చకులు బిక్షమయ్య శాస్త్రి, గణేష్ శాస్త్రిలు అన్నపూర్ణ దేవి అలంకరణలో అలంకరించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లిం చుకున్నా రు. అనంతరం భవాని దీక్షలు చేపట్టిన స్వాములకు కార్యక్రమాన్ని నిర్వహించారు.



## ములుగు మున్సిపాలిటీలో ఉన్న సమస్యలపై కమీషనర్‌కి వినతి పత్రం

- బిజెపి మండల అధ్యక్షులు రాయంచు నాగరాజు



**ములుగు ప్రతినిధి,సెప్టెంబర్ 23(జనంసాక్షి):** బిజెపి మండల అధ్యక్షులు రాయంచు నాగరాజు ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ సంపత్ ని కలిసి ములుగు మున్సిపాలిటీలో ఉన్నటువంటి సమస్యలపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు రాయంచు నాగరాజు మాట్లాడుతూ, ములుగు మున్సిపాలిటీలో పారిశుద్ధ పనులు చేపట్టాలని కోరుతున్నాం, అదేవిధంగా ములుగు పట్టణంలో గల వీధులలో సిమెంట్ రోడ్లకు ఇరువైపులా పనికిరాని చెట్లు పెరిగి చెత్తాచెదారంతో పేరుకుపోయి పాములు తిరిగే ప్రమాదం ఉంది. కావున దాని వలన ప్రజలు ఇబ్బందులు పడే అవకాశం ఉన్నది. మొరం తో కూడుకున్నటువంటి రోడ్లు ఉన్న వీధులలో కూడా వర్షాల ప్రభావంగా గుంతలు పడి వాహనాలు మరియు ప్రజల రాకపోకలకు ఇబ్బందులుగా మారాయి. పండుగ సమీపిస్తున్న దృష్ట్యా వీధులలో బ్లీచింగ్ పౌడర్ చల్లి ప్రజలు అనారోగ్య పరంగా కాకుండా చూడాలని కోరుతున్నాం, పండగ సమీపిస్తున్న వేళ ములుగు రహదారిపై ఫ్లెక్సీలు భారీగా పెట్టే అవకాశం ఉంది. దీని వలన ప్రజలకు మరియు వాహనాలకు ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉంది కావున తగు చర్యలు తీసుకోగలరు. ఈమధ్య ప్రముఖ పత్రికలో వచ్చినటువంటి మట్టి తోడేలు అనే వార్త రావడం జరిగింది కావున మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న మొరం తవ్వకాల వ్యాపారులపై కూడా తగు చర్యలు తీసుకొని మొరం తవ్వకాలని ఆపాలని కోరుతున్నాం. తెలంగాణలోనే అతి పెద్ద పండుగ అయినటువంటి బతుకమ్మ , దసరా పండుగ సమీపిస్తున్న వేళ ములుగు మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులకు పెండింగ్ బకాయి ఉన్నటువంటి వేతనాలను వెంటనే ఇవ్వాలని కోరుతున్నాం.అదేవిధంగా ములుగు మున్సిపాలిటీలో చాలా వీధులలో ఇప్పటివరకు సిమెంట్ రోడ్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి వెంటనే సిమెంట్ రోడ్లు మరియు డ్రైనేజీ కాలువలు కూడా ఏర్పాటు చేయాలని కోరుతున్నాం. పై అంశాలన్నీ మున్సిపలిటీ అధికారులు దృష్టి కేంద్రీకరించి మున్సిపాలిటీలో ఉన్నటువంటి సమస్యలను వెంటనే పరిష్కరిస్తారని భారతీయ జనతా పార్టీ తరఫున కోరుతున్నాం. లేనిపక్షంలో రాబోయే రోజుల్లో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు దొంతి రెడ్డి రవి రెడ్డి, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి కుక్కల పవన్ కళ్యాణ్, మండల కార్యదర్శి వేల్పుకుండా రఘువీర్, బిజెపి నాయకులు అగ్గిమెట్ల శ్రీనివాస్, నిమ్మళవేని రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రీ దేవి అవతారంలో అమ్మవారు

- వివేకానంద యూత ఆధ్వర్యంలో శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో



**భీమదేవరపల్లి సెప్టెంబర్ 23 (జనంసాక్షి):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో వివేకానంద యూత్ ఆధ్వర్యంలో దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు సోమవారం నాడు ఘనంగా ప్రారంభమయ్యాయి. గ్రామంలో ప్రతిష్టించిన దుర్గాదేవి విగ్రహాన్ని కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో అలంకరించారు. పురోహితులు శివ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు,హెూమాలు నిర్వహించి అమ్మవారిని అభిషేకించి అలంకరించారు. మంగళవారం రెండవ రోజు అమ్మవారు గాయత్రీ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. గాయత్రీ మాతను సకల విద్యల మూలమూర్తిగా భావించే భక్తులు కుటుంబ సమేతంగా పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారి దరసనంతో మనసారా పూజలు చేశారు.అనంతరం తీర్థప్రసాదాలు పంపిణీ చేయడంతో వేదిక వద్ద ఆధ్యాత్మిక వాతావరణం అలముకుంది. కమిటీ సభ్యులు మాట్లాడుతూ గత 13 ఏళ్లుగా వివేకానంద యూత్ ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు దాతల సహకారంతో శరన్నవరాత్రి ఉత్సవాలను విశేషంగా నిర్వహిస్తున్నాం.ప్రతి ఏడాది భిన్నమైన అవతారాలలో అమ్మవారిని అలంకరించి భక్తులకు దర్శనం కల్పించడం ఆనవాయితీగా కొనసాగుతోంది.ఈసారి కూడా గ్రామస్తులంతా ఒక కుటుంబంలా కలసి ఉత్సవాలను విజయవంతం చేస్తున్నారు అని తెలిపారు. గ్రామస్థుల ఉత్సాహం భక్తుల తహతహతో అ కాలనీలో ఆధ్యాత్మిక క్షేత్రంలా మారి ఉత్సవ వాతావరణం నెలకొంది. ఈ పూజ కార్యక్రమంలో విగ్రహ దాత బసవరాజుల రమేష్ అనూషతో పాటు ఉడుత విటోభ,శ్రీనాథ్ పోతుగంటి రాకేష్ సకినాల రమేష్,బైరి రాంబాబు,దూలం జగన్,కీర్తి లవన్ గుడికందుల శ్రీకాంత్ పిల్లల శ్రీధర్ యుగేందర్,బైరి సదానందం,లోకేష్ గణేష్,చరణ్, లల్లు సుకృత్,విశ్రుత్, అనిరుద్,శ్రీలత, మాధవి,సునీత,రాధిక సుకన్య, సింధూజ నిఖిత,యశస్విని సహస్ర,రిషిత,ప్రియాంక పాల్గొన్నారు.

## తీరని యూరియా కొరత... రైతులకు తప్పని తిప్పలు...!

- రాత్రంతా టోకెన్ల కోసం పడిగాపులు కాసిన రైతులు
- జిల్లా పరిషత్ పాఠశాలలో యూరియా కోసం రైతుల బారులు



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 23 (జనంసాక్షి):** రైతన్నలకు యూరియా కొరత తప్పడం లేదు. మండలంలోని జల్లి గ్రామంలో యూరియా పంపిణీ చేస్తున్నారని తెలుసుకున్న చుట్టు పక్కల గ్రామాల రైతులు జల్లి గ్రామానికి పెద్ద ఎత్తున చేరుకున్నారు. సోమవారం రాత్రి 2 గంటల నుండి యూరియా టోకెన్ల కోసం పడిగాపులు కాశారు. మంగళవారం ఉదయం జిల్లా పరిషత్ పాఠశాలలో పోలీసు బందోబస్తు నడుమ యూరియా బస్తాలు పంపిణీ చేయడంతో రైతులు బారులు తీరి నిలబడి తీసుకెళ్లారు. జల్లి గ్రామానికి చెందిన రైతులకు మాత్రమే యూరియా అందించి ఇతర గ్రామాలకు చెందిన రైతులకు యూరియా బస్తాలు ఇవ్వకపోవడంతో పడిగాపులు కాసిన రైతులు నిరాశతో వెనుదిరిగి వెళ్లిపోయారు. సరిపడా యూరియా బస్తాలు తెప్పించి రైతులకు అందించాలని బిఆర్ఎస్ యువ నాయకులు కొర్ర మోహన్, చుట్టుపక్కల గ్రామాల రైతులు డిమాండ్ చేశారు.

## మేడారం వనదేవతలను దర్శించుకున్న ఎమ్మెల్యే రేవూరి

**పరకాల, సెప్టెంబర్ 23 (జనంసాక్షి):** తెలంగాణ కుంభమేళాగా పేరుగాంచిన మేడారం జాతర అభివృద్ధి, ఆలయ విస్తరణ, భక్తులకు మరింత సౌకర్యాలు కల్పించే దిశగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మంగళవారం రోజున మేడారంలో పర్యటించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రు లు, ఉమ్మడి జిల్లా ఎంపీలు, ఎమ్మెల్యేలతో కలిసి పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం వన దేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# సింగరేణి ఇండోర్ క్రీడల్లో పాల్గొన్న కార్మికులు



**భూపాలపల్లి, సెప్టెంబర్ 23 (జనంసాక్షి):** వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆద్వర్యం లో భూపాలపల్లి ఏరియా లో సింగరేణి కంపెనీ బాడీబిల్డింగ్, వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్ పోటీలను భూపాలపల్లి ఏరియా సింగరేణి కృష్ణ కాలనీ మినీ ఫంక్షన్ హాల్ లో ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించి మాట్లాడుతూ. డబ్ల్యూపిఎస్ అండ్ జి ఎ క్రీడలు సింగరేణి సంస్థలో ప్రతి ఒక్కరిలో ఒక సెలబ్రేషన్ లాగా నిలుస్తాయన్నారు . క్రీడలు మనందరిలో మానసిక ఉల్లాసం, సానుకూలతను నింపుతాయన్నారు . మంచి ఆరోగ్యం, క్రమశిక్షణ, టీమ్ వర్క్ ను వికసింపజేస్తాయని . నేటి ఆధునిక జీవన విధానంలో వర్క్ లైఫ్ బ్యాలెన్స్ కోసం క్రీడల పాత్ర మరింత ప్రాధాన్యతను సంతరించుకుంది. మహిళ ఉద్యోగులు క్రీడల్లో రాణించాలని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. సింగరేణి చరిత్రలో తొలిసారిగా మైనింగ్, ఎలక్ట్రికల్ అండ్ మెకానికల్ విభాగాల్లో గణనీయంగా మహిళా ఆఫీసర్లు నియమితులయ్యారు. వీరు పురుషులతో సమానంగా భూగర్భ గనుల్లో పనులు నిర్వహిస్తున్నారు. సింగరేణిలో మహిళా రెస్క్యూ టీమ్స్ కూడా ఏర్పాటు అయ్యాయి. ఈ అవకాశాలతో మహిళలు సింగరేణి లో అన్ని రంగాల్లో, ముఖ్యంగా క్రీడలలో, స్ఫూర్తిగా ముందుకు రావాలని సూచించారు. మహిళల పాత్రను మరింత ప్రోత్సహిస్తూ, మహిళా ఉద్యోగులు క్రీడల్లో విజయం సాధించాలని అన్నారు. త్వరలో జరిగే కోల్ ఇండియా క్రీడా పోటీలలో సింగరేణి ని ముందు వరుసలో నిలబెట్టాలని, ఆత్మవిశ్వాసంతో పతకాలను గెలుచుకు రావాలని కోరారు . సింగరేణి సంస్థలో ప్రతి ఏడాది లాగే ఈ క్రీడలను నిర్వహించడం ఆనందకరం. ఉద్యోగులు చెడు వ్యసనాలకు దూరంగా వుండి, క్రీడలు రోజు వారి మన కార్యకలాపాలలో భాగం చేసుకోవాలని సూచించారు.మనం ఆరోగ్యంగా, ఉల్లాసంగా ఉండేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. క్రీడలను విజయవంతంగా నిర్వహిస్తున్న న్యాయనిర్ణేతలకు , నిర్వాహకులకు, పాల్గొనే ఉద్యోగులకు, అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో,సీఎం ఓ ఐ ఏ భూపాలపల్లి ఏరియా అధ్యక్షులు యం డి. నజీర్, ఏఐటీయూసీ భూపాలపల్లి బ్రాంచ్ కార్యదర్శి మోటపలుకుల రమేశ్ , ఐఎన్టియుసి భూపాల పల్లి ఉపాధ్యక్షులు బెతెల్లి మధుకర్ రెడ్డి, క్రీడల గౌరవ కార్యదర్శి శ్రావణ్ కుమార్, న్యాయ నిర్ణేతలు గా ఏసప్ప , మహమ్మద్ ఇంతియాజ్, మల్లేష్ యాదవ్, ఎం హనుమంత్ రాజ్ , స్పోర్ట్స్ సూపర్వైజర్స్ జాన్ వెస్లీ , అశోక్ , నరేందర్ రెడ్డి , హెచ్. రమేష్ ,పర్స శ్రీనివాస్ స్పోర్ట్స్ కోఆర్డినేటర్ పాక దేవయ్య, తదితర క్రీడాకారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# అన్నపూర్ణేశ్వరి మాత గా దర్శనమిచ్చిన శ్రీ భద్రకాళి అమ్మవారు

**వరంగల్ ఎంజీఎం, సెప్టెంబర్ 23(జనంసాక్షి):** శ్రీ భద్రకాళి దేవస్థానంలో దేవిశరన్నవరాత్రులు రెండవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం గంటలు 04-00లకు నిత్యహ్నికం నిర్వర్తించిన పిమ్మట అర్చకులు అమ్మవారిని అన్నపూర్ణేశ్వరిగా అలంకరి ంచారు. ఈ రోజు అమ్మవారికి ఉదయం బ్రహ్మచారిణి, సాయంకాలం దేవజా దుర్గా క్రమాలలో పూజారాధనలు జరిపారు. ఉదయం మకర వాహన సేవ, సాయంకాలం చంద్రప్రభ వాహన సేవ పై ఊరేగించారు. నవదుర్గా క్రమంలోని బ్రహ్మచారిణి దుర్గా క్రమంలో ఆరాధింపబడిన అమ్మవారు సాధకుల దృష్టిని శరీరంలోని స్వాదిస్టాన చక్రంమీద కేంద్రీకరిం పజేసి సాధకుడిని విష్ణుమూర్తి యొక్క అనుగ్రహా నికి పాత్రులను చేసి అధికారం, జ్ఞానం రెండింటిని ప్రసాదిస్తుంది. దేవజా దుర్గా ఈమె సమస్త దేవతా కోపసంభూత, సాధకుడిని భాదిస్తున్న అసూరీ శక్తులను దునిమి పారేస్తుంది.మకర వాహనం మీద అమ్మవారిని గంగాభవానిగాను, చంద్రప్రభ వాహనం మీద అమ్మవారిని రాజరాజేశ్వరిగాను అలంకరించారు. మకర వాహనం మీద గంగాభవానిగా అమ్మవారిని దర్శించడం వల్ల జలగండాలు దూరమవుతాయి. చంద్రప్రభ వాహనం మీద రాజరాజేశ్వరిగా ఊరేగుతున్న అమ్మవారిని దర్శించడం వల్ల సాధకుడు చంచలత్వాన్నివీడి మనస్సు స్థిరమై సాధనలో నిమగ్నమవుతాడు. మూడవ రోజు మంత్ర దీక్షకు సంకేతంగా అమ్మవారిని గాయత్రిగా అలంకరిస్తే ఆ మంత్ర దీక్షకు ముందు రెండవ రోజు సాధకుడి తల్లితో సహా భోజనం పెడతారు దానికి సంకేతంగా రెండవ రోజు అన్నపూర్ణేశ్వరిగా అమ్మవారిని అలంకరించడంలోని నేపథ్యం. ఈ అన్నపూర్ణేశ్వరి అలంకారంలో వున్న అమ్మవారిని దర్శించడం వల్ల ఆకలి బాధలు దరిచేరవు, భక్తులకు మృస్టాన్నప్రాప్తి కలిగి అధిక కాలం సాధన కొరకు వెచ్చించే బుద్ది ఏర్పడుతుంది. ఈ రోజు కార్యక్రమాలకు ఉబయధాలుగా సూర్యకు టీర్ అధినేతలు తంగళ్ళపల్లి తిరుమలదేవి, సంపత్



కుమార్,హర్షవర్ధన్-డాక్టర్ మానస, కుమారి వైష్ణవి, కరీంనగర్ వాస్తవ్యులు యాద సత్యదీప్ ప్రవళిక దంపతులు యాద రూహి, బాలచంద్ర హెళ్ళ-రేణుఖ దంపతులు, చంద్రశేఖర శెట్టి-జ్యోతి దంపతులు, కొప్ప నాగరాజా శెట్టి-ప్రభావతీ దంపతులు, అన్నపశెట్టి-హేమ దంపతులు, సందీప్ శెట్టి నమ్రతా దంపతులు ఉభయ దాతలుగా వ్యవహరించారు.సాయంకాలం నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా హరికథ, భక్తి సంగీతం, కర్నాటక సంగీతం, కూచిపూడి నృత్యాలు భక్తులను ఎంత గానో అలరించాయి.

# రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన విద్యార్థులు





**స్టేషన్ ఘన్పూర్, సెప్టెంబర్ 23 (జనంసాక్షి) :** ఈనెల 25 నుండి 28 వరకు నిజా మాబాద్ జిల్లాలోనీ ముప్కల్ లో జరగబోయే35వ సబ్ జూనియర్స్ రాష్ట్ర స్థాయి కబడ్డీపోటీలకు స్టేషన్ ఘన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని చాగల్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 10వ తరగతి చెందిన పి సాయి చరణ్, 8వ తరగతికి చెంది న కృతిక ఎంపిక అయ్యారని ఎంఈవో, పాఠశాల ప్రధా నోపాధ్యాయుడు కొమురయ్య తెలిపారు. రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన పి సాయి చరణ్, కృతిక లను ప్రధానోపాధ్యాయుడు కొమురయ్య, ఫిజికల్ డైరె క్టర్ డాక్టర్ వెంకటేశ్వర్లు,స్టాఫ్ సెక్రెటరీ ప్రకాశం ఉపాధ్యా యులు అంజిరెడ్డి, ప్రసాద్, రంజిత్ కుమార్, వేణు గోపాల్ ,పరమేశ్వరి, శాంతి, విజయ కుమారి, లలిత, మాజీ సర్పంచ్, కబడ్డీ అసోసియేషన్ జిల్లా చైర్మన్ పోగుల సారంగపాణీ, కార్యదర్శి తోటకూరి గట్టయ్య, విద్య కమిటీ చైర్మన్ బుర్ల అనిత, ఎస్ఎంసి మాజీ చైర్మన్ బాస్కుల సమ్మయ్య, మాదిరెడ్డి రాఘవరెడ్డి, అన్నపు కుమార్ అభినందించారు.

# నాగమయ్య గుడి ధర్మకర్తల ప్రమాణ స్వీకారోత్సవం



**వరంగల్ ఈస్ట్ ,సెప్టెంబర్ 23 (జనంసాక్షి) :** ఉర్సు నాగేంద్ర స్వామి దేవస్థానము నం దు కొండ దంపతుల ఆదేశా ల మేరకు ఎండోమెంట్ ఇ న్స్పెక్టర్ అనిల్ కుమార్ చేత ధర్మకర్తల ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది .తోట నర్సయ్య చైర్మగా ఎక్స్పాన్షన్ మెంబర్ ,ఆలయ ప్రధాన పూజారి శ్రీరామ్ శర్మ, ధర్మ కర్తలుగా వడ్లకొండ జగన్నాథం ,ఈదుల లావణ్య,వనం వేణు,శంకేసి అనిల్ కుమార్,విలాసారం సంధ్య.ఈ కార్యక్రమానికి సహకరించిన కొండ దంపతులకు రాష్ట్ర నాయకులు గోపాల నవీన్ రాజుకి 41 డివిజన్ కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి గౌడ్ ధన్యవాదాలు తెలపడం జరిగింది .ఇట్టి కార్యక్ర మానికి ఆలయ ఈవో ప్రసాద్, రాష్ట్ర నాయకుడు మీసాల ప్రకాష్ ,మాజీ కార్పొరేటర్ కత్తిరిశాల వేణుగోపాల్, మహిళా నాయకురాలు విజయ రామచందర్, తరాల రాజమణి,బత్తిని అఖిల్ ,దాసి రాందేవ్, జినుక రమేష్, మును కుంట్ల చంద్రమౌళి . పాలకుర్తి శ్రీనివాస్,ఈదుల బిక్షపతి, కుమార్, కలకొట్ల రమేష్,పాల రంజిత్,ఈదుల రమేష్ పాల్గొన్నారు.

# గాయత్రి దేవి అలంకరణలో అమ్మవారు



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 23 (జనంసాక్షి):** గాయత్రి దేవి అలంకరణలో దుర్గాదేవి అమ్మ వారు భక్తులకు దర్శనమిచ్చారు. శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండలంలోని ఎల్లయ్య గూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన దుర్గా దేవిని రెండవ రోజు గాయత్రీ దేవి అలంకరణలో అలంకరించారు. అనం తరం అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో మంచోజు మనోజ్ కుమార్, కాకితోజు ఉపేందర్, కర్రె శ్రీనివాస్, గందె వరుణ్ తేజ, వేముల శ్రీరామ్, నల్ల రాకేష్, బొమ్మెర బోయిన గణేష్, శ్రీకాంత్, రిషికేష్, భరత్, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ శ్రీనివాస్ గౌడ్‌ను పరామర్శించిన మోకుదెబ్బ నాయకులు



**నర్సంపేట సెప్టెంబర్ 23 (జనంసాక్షి) :** నర్సంపేట పట్టణానికి చెందిన టీవీ 5 సీనియర్ రిపోర్ట్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ తండ్రి వెంకటయ్య గౌడ్ ఇటీవల స్వర్గస్తులయ్యారు. మంగళవారం గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ నాయకులు ఆయన స్వగృహం లో కీ.శే. వెంకటయ్య గౌడ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం శ్రీనివాస్ గౌడ్ ను పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి గోడిశాల సదానందం గౌడ్, రాష్ట్ర కార్యదర్శి మద్దెల సాంబయ్య గౌడ్, జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకటేశ్వర్లు గౌడ్, జిల్లా సలహాదారులు రామగోని సుధాకర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి శీలం వీరన్న గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు జునూరి నరేష్ గౌడ్, గంధసిరి సాంబరాజ్యం గౌడ్,డివిజన్ అధ్యక్షులు కందుల శ్రీనివాస్ గౌడ్, పుల్లూరి రమేష్ గౌడ్, కొంకాల గౌతమ్ గౌడ్ పాల్గొన్నారు.

# నేడు బిఆర్ఎస్ మండల కార్యాలయం ప్రారంభం

- ప్రారంభించనున్న మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 23 (జనంసాక్షి):** నేడు బుధవారం బిఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించనున్నట్లు బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాల్నె వెంకన్న మంగళవారం తెలిపారు. చెన్నారావు పేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన నూతన కార్యాలయాన్ని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఉదయం 8:30 గంటలకు ప్రారంభోత్సవం చేయనున్నట్లు తెలిపారు. బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, గ్రామాల నాయకులు, పార్టీ శ్రేణులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# దుర్గామాతకి ప్రత్యేక పూజలు చేసిన బిల్లా సుధీర్ రెడ్డి

**రాయపర్తి,సెప్టెంబర్ 23(జనంసాక్షి):** శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా రాయపర్తి మండల కేంద్రంలోని రామాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహానికి ప్రత్యేక పూజలు చేసిన బిల్లా సుధీర్ రెడ్డి,విగ్రహా దాత కొండపల్లి శశి కుమార్.ఈ కార్యక్రమంలో కోతి కళ్యాణ్,కొండపల్లి సందీప్,మచ్చ సచిన్,తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్‌లో చేరిన బిజెపి కిసాన్ మోర్చా అధ్యక్షుడు



**నెరడిగొండ సెప్టెంబర్23(జనంసాక్షి):**స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ ఎస్ పార్టీ విజయడంఖా మోగనుందని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. మండల బిజెపి కిసాన్ మోర్చా అధ్యక్షుడు చెట్పల్లి వెంకటేష్ మంగళవారం రోజున బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరితో పాటు కిసాన్ మోర్చా మండల కార్యదర్శి ఉయిక గంగాధర్ మండల ఉపాధ్యక్షుడు గస్కంటి సంజీవ్ బిజెపి నాయకులు చెట్పల్లి సంతోష్ రవి గులాబీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం కిసాన్ మోర్చా అధ్యక్షుడు చెట్పల్లి వెంకటేష్ మాట్లాడుతూ రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమని, అనిల్ జాదవ్ నాయకత్వంలోనే బోథ్ నియోజకవర్గం అభివృద్ధి బాటలో నడుస్తుందని నమ్మి పార్టీలో చేరడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం బీఆర్ఎస్ పార్టీ విజయడంఖా మోగియ్యనుందని ప్రతీ కార్యకర్త కంకణం కట్టుకొని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శివారెడ్డి మాజీ ఎంపిపి రాథోడ్ సజన్ దేవేందర్ రెడ్డి నాయకులు సాబ్లే సంతోష్ రాథోడ్ రాజశేఖర్ రాథోడ్ సురేందర్ గులాబ్, లక్ష్మణ్ గణేష్ నాయక్ మాజీ సర్పంచ్ మురళి గోపి మాజీ సర్పంచ్ వెంకట రమణ తదితరులు ఉన్నారు.

# నెన్నెలలో భారీ వర్షం



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 23, (జనంసాక్షి):** బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండలంలో మంగళవారం భారీ వర్షం కురిసింది. మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమైన భారీ వర్షం ఏకధాటిగ కురవడంతో ఎర్రవాగు, కుమ్మరి వాగు ఉప్పొంగి పోయాయి. భారీ వర్షం కారణంగా నెన్నెల మండల కేంద్రంలో విద్యుత్ సరఫరా నిలిచి పోయింది. వర్షం కారణంగా విద్యుత్ సరఫరా నిలిచి పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదురుకున్నారు. ఇదే తరుణంలో పాముల బెడద కూడా తీవ్రంగా ఉంది. నెన్నెల మండల కేంద్రంలో కొండపర్తి బీమయ్య ఇంటిలో నాగు పాము చొరబడి హల్చల్ సృష్టించింది. ఇరుగుపొరుగు వారు స్పందించి వెంటనే నాగుపామును చంపేయడంతో పెను ప్రమాదం తప్పింది. కరెంటు లేకపోవడం, పాములు ఏసమయంలో ఇంట్లో చొరబడుతున్నాయో తెలియని పరిస్థితి నెలకొంది. ఓవైపు పాముల బెడద, ఓవైపు వర్షం, మరోవైపు దోమల బెడదతో చిన్న పిల్లలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కాగా వర్షాలు ఇక లేవని భావించిన రైతులు తమ పంట చేలకు మందులు పిచికారీ చేయగా కురిసిన భారీ వర్షంతో ఓవైపు మందులు వృధా, చేసిన శ్రమ వృధా, ఆర్థికంగా కూడా నష్టం పోయారు.

## ఘనంగా పోషక మాస వారోత్సవాలు

**రాయపర్తి,సెప్టెంబర్ 23(జనంసాక్షి):** మండలంలోని కొత్త రాయపర్తి అంగన్వాడి సెంటర్‌లో ఘనంగా పోషక మాస వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ డెబోరా,సూపర్వైజర్ మాధవి లత,ఫోర్త్ సెంటర్ అంగన్వాడి టీచర్ అయిత కృష్ణవేణి,అంగన్వాడీ టీచర్లు విజయ రాణి,శశిరేఖ,చంద్రకళ,కవిత,తదితరులు పాల్గొన్నారు.



# డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేసేదాకా పోరాటం ఆపేది లేదు

- సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్, ఎండి యాకూబ్
- డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేయాలని నిరుపేద లబ్ధిదారులతో ర్యాలీ నిరసన
- నిరసన ర్యాలీకి సంఘీభావం తెలిపిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు




**తొర్రూరు , సెప్టెంబర్ 23 (జనంసాక్షి):** తొర్రూరు పట్టణ కేంద్రంలోని గోపల గిరి రోడ్డులో నిర్మాణాలు పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిరుపేద లబ్ధిదారులకు పంపిణీ చేసే వరకు పోరాటం ఆపేది లేదని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్, తొర్రూరు మండల కార్యదర్శి జిల్లా కమిటీ సభ్యులు ఎండి యాకూబ్ లు అన్నారు. మంగళవారం సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఇండ్లు లేని నిరుపేద లబ్ధిదారులతో కలిసి స్థానిక గెస్ట్ హౌస్ నుండి బస్టాండ్ మీదుగా రామకృష్ణ టాకీస్ సెంటర్ నుండి సమీకృత వెజిటేబుల్ మార్కెట్ గాంధీ సెంటర్ వరకు ర్యాలీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బొల్లం అశోక్, ఎండి యాకూబ్ లు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కోట్ల రూపాయలు వెచ్చించి రెండు పడక గదుల ఇల్లు నిర్మాణాలు పూర్తి చేసి ఉన్న ఇండ్లను గత ప్రభుత్వం పంచకపోగా... ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని భారీ మెజారిటీతో గెలిపిస్తే రెండు సంవత్సరాలు అవుతున్నప్పటికీ ఇండ్లు పంపిణీ చేయకుండా విస్మరించడం ఎంతవరకు సమంజసం అని విమర్శించారు. ఎందరు రాజకీయ నాయకులు మారిన ఏమున్నది గర్వకారణం అని అనేలా గత ప్రభుత్వానికి ప్రస్తుత ప్రభుత్వానికి తేడా ఏమున్నది అనిపించేలా ప్రస్తుత ప్రభుత్వ వ్యవహారం ఉన్నదని అన్నారు. అధికారులు కూడా రాజకీయ నాయకుల వలె అబద్ధాలు చెప్పి కాలయాపన చేస్తున్నారని 45 రోజులు సమయం అడిగిన అధికారులు నేటికీ వంద రోజులు గడుస్తున్నప్పటికీ అధికారుల కు చెవు మీద పేను బారిన చందంగా కూడా లేదా అని ప్రశ్నించారు. స్థానిక శాసన సభ్యురాలు స్పందించి నిర్మాణాలు పూర్తయి ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇండ్లు లేని నిరుపేద లబ్ధిదారులకు తక్షణమే కేటాయించాలని లేనియెడల విజయదశమి రోజు గృహప్రవేశాలు చేస్తామని హెచ్చరించారు. నిరసన కార్యక్రమం నిర్వహిస్తుండగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గాంధీ సెంటర్లో మీరు చేస్తున్న పోరాటం న్యాయమైనదేనని మా ప్రభుత్వంలో నిర్మాణాలు పూర్తయిన ఇళ్లను ఎన్నికల కోడ్ రావడంతో పంపిణీ చేయలేదని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతుందని.. ఇప్పటి వరకు పంపిణీ చేయకుండా ఉండడం సరి కాదని అన్నారు. మీ నిరసన కార్యక్రమానికి భారత రాష్ట్ర సమితి పార్టీ నుండి పూర్తి మద్దతు ఉంటుందన్నారు ఈ నిరసన ర్యాలీ కార్యక్రమంలో సీపీఎం నాయకులు జమ్ముల శ్రీనివాస్, కొమ్మనబోయిన యాకయ్య, డోనక దర్గయ్య, బోర స్వామి, జితేందర్ రెడ్డి, తాళ్ల వెంకటేశ్వర్లు, ఎండి నజీర్, ఉమ్మగాని యాకయ్య, దొమ్మటి సోమయ్య, శోభ, వరలక్ష్మి, షమీనా, డోనుక యాకాంత, శ్రీలత, అరుణ, మల్లయ్య, 300 వందల మంది లబ్ధిదారులు పాల్గొన్నారు.

# మైలారంలో ఘనంగా ఆయుర్వేద దినోత్సవం

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మైలారంలో మంగళవారం 10 వ ఆయుర్వేద దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా గ్రామంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సిహెచ్ మధుసూదన్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి క్యాంపును ప్రారంభించారు. ప్రజలకు వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, తగిన మందులు అందజేశారు. పలు ఆరోగ్య సూచనలు తెలియజేశారు. ఈ మెగా వైద్య ఆరోగ్య శిబిరంలో మోకాళ్ల నొప్పులు, వంటి నొప్పులు, చర్మ సంబంధిత వ్యాధులు, షుగర్ సంబంధిత వ్యాధులు సహ మొత్తం 425 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ప్రజలకు యోగా విశిష్టత గురించి తెలియజేశారు. ఈ మెగా ఉచిత వైద్య ఆరోగ్య శిబిరంలో జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ తనూజ రాణి, డాక్టర్ సారంగపాణి, డా.జగదీష్ కన్నా, డా. గీత, ఫార్మసిస్టులు



సుమలత, జార్జి రెడ్డి, సుమన్, ఎఎన్ఎం విజయ, జిల్లా ఎపడమిక్ సభ్యులు తలతోటి పరమేశ్వర్, ఊరుగొండ గోపి, రమేష్ కుమార్, కాపర్తి రాజు, ఆశా కార్యకర్తలు మౌనిక, రమ, సుజాత, ఆరోగ్య కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## దుర్గామాత మండపం ముందు మహా అన్నదానం



**స్టేషన్ ఘన్పూర్, సెప్టెంబర్ 23 (జనంసాక్షి) :** స్టేషన్ ఘన్పూర్ పట్టణ కేంద్రంలోని శ్రీ మాత శరన్నవ రాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి అమ్మవారు రెండవ రోజు శ్రీ గాయత్రి దేవి అవతారంలో దర్శనం ఇవ్వడం జరిగింది. శ్రీ దేవి శరన్న వరాత్రి ఉత్సవాల్లో భాగంగా గాయత్రీ దేవి అమ్మవారికి అర్చకుడు ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మహా అన్నప్రసాద దాతలు గట్టు శ్రీనివాసు (బంగ్లా), గట్టు వంశి, గట్టు తరుణ్, ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో హాజరై గాయత్రీ దేవి అమ్మవారిని దర్శించుకొని, అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ నిర్వాహకులు గడ్డం కృష్ణమూర్తి, గన్ను కార్తీక్,మునిగల విజయ్, పల్లెర్ల రంజిత్, దామెర శ్రావణ, గడ్డం విష్ణు, గట్టు వంశీ, గట్టు తరుణ్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎమ్మార్వో ని సన్మానించిన ఎమ్మార్పీఎస్ నాయకులు

**శాయంపేట ,సెప్టెంబర్ 23 (జనంసాక్షి):** శాయంపేట మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు తుడుం వెంకటేష్ మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ మండల కమిటీ , మండలంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎమ్మార్వో ని కలిసి శాలువాతో సన్మానం చేయడం జరిగింది. మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాల ప్రజల కోసం నిత్యం నిరంతరం సమాజం కోసం అన్ని వర్గాల ప్రజల కోసం ఎమ్మార్పీఎస్ ప్రజల పక్షాన ఉద్యమాలు చేయడం జరుగుతుంది. దళిత ,గిరిజన, బహుజన వర్గాలకు భూ సమస్యలు భూభారతి ద్వారా పరిష్కారం చేయాలని ఎమ్మార్వోని కోరడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అరికెల్ల దేవయ్య,ముఖేష్,మామిడి భాస్కర్ ,మారపల్లి చిరంజీవి ,మారపల్లి ప్రభాకర్, మంద కుమార్ , కత్తి విజయ్ , గన్నార సుజిత్ , తదితరులు పాల్గొనడం జరిగింది.



## అగ్రకులాలకు ఒక న్యాయము..దళితులకు, గిరిజనులకు,ఒక న్యాయమా



**గూడూరు,సెప్టెంబర్23(జనంసాక్షి):**అవినీతిఆరోపణలు ఎదుర్కొంటున్న గూడూరు మండలం బ్రాహ్మణపల్లి కెజీబి వీ ఎస్ఓ పై ఇంత వరకు అధికారులు చర్యలు ఎందుకు తీసుకోవటం లేదని ఎంఆర్పి ఎస్ గూడూరు మండల అధ్యక్షులు భాషిపాక నవీన్ కుమార్ డిమాండ్ చేశారు. ఈసందర్భంగా అయన విలేకరులతో మాట్లాడుతూ గతంలో ఇదే కేజీబీవీలో పనిచేసిన ఇద్దరు ఎస్ఓ,లను ఒక అకౌంటెంట్ ని,ఒక ఏఎన్ ఎం,నీ సస్పెండ్ చేసి, అనంతరం రిమూవ్ ద సర్వీస్ చేయడం జరిగిందని,వీరంతా గిరిజనులు(కోయ,లంబాడి) కులల వర్గానికి చెందినవారని, కానీ ఇటీవల జరిగిన ఘటనలో పిల్లలు తినవలసిన బియ్యాన్ని అమ్మేసినటు వంటి బియ్యానికి అన్ని ఆధారాలు ఉన్నప్పటికీ ఫోటోస్, వీడియోస్ పత్రికలలో,సోషల్ మీడియాలో కూడా వైరల్ కావడంతో మండల అధికారులు ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు సంఘటన స్థలానికి చేరుకొని దొరికిన బియ్యాన్ని పంచనామ చేసి,అధికారులు ఆ బియ్యం బస్తాలను స్వాధీనం చేసుకుని, తీసుకపోయినటువంటి వ్యక్తి నీ విచారించి,జరిగిన విషయాన్ని నిరభ్యంతరంగా ఎవరు చెబితే చేశానో అని చెప్పినటువంటి సాక్షి వాంగ్మూలం విన్న విద్యాశాఖ అధికారులు కానీ,మండల అధికారులు కానీ ఇంతవరకు వారిపై ఎటువంటి చర్యలు తీసుకోక పోవడం చాలా ఆచార్యకరమని అయన అన్నారు.అంటే ఇక్కడ ఇప్పుడు కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ అగ్రకులానికి చెందిన వారు కాబట్టే నా..?,అంటే ఇక్కడ అగ్రకులాలకు చెందిన వారికి ఒక న్యాయం.. దళితులకు గిరిజనులకు ఒక న్యాయమా? అని ప్రశ్నించారు.అదే దళితులను, గిరిజనులను,ఏమాత్రం ఆలోచించకుండా అప్పటికప్పుడే తుది నిర్ణయం తీసుకొని సస్పెండ్ చేయడం మరియు రిమూవ్ ద సర్వీస్ చేయడం జరిగిందని,ఇప్పుడు వారి పరిస్థితి ఆగమ్య గోచరంగా ఉంది,కానీ ఇంత మంది అధికారులు వచ్చి కూడా సాక్షాదారాలతో దొరికినటువంటి బియ్యం బస్తాలను చూచి కూడా ఏటువంటి నిర్ణయం తీసుకోవడం లేదు ఎందుకు..? అంటే అక్కడ అగ్రవర్ణా కులాలకు సంబంధించిన వాళ్ళు కాబట్టి వారికి రాష్ట్ర ప్రభుత్వం సంబంధించిన లోకల్ రాజకీయ నాయకులు, బడా నేతల సహకారము ఉంది,కాబట్టి అధికారులు ఇంతవరకు చర్యలు తీసుకోక పోవడ విడ్డురకరమని,ఇదెక్కడి న్యాయమని,ఇంతవరకు అధికారులు ఎటువంటి నిర్ణయం తీసుకోకపోవడంతో ఇప్పటికైనా వారిపై చర్యలు తీసుకోకపోతే ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో ఈ సంఘటనపై ఉద్యమం చెపడతామని అయన జిల్లా అధికారులకు హెచ్చరించారు.

## నెక్కొండ ల్యాండ్రీ షాప్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా రామారపు రాము



**నెక్కొండ జనం సాక్షి**నెక్కొండ మండల కేంద్రంలోని ల్యాండ్రీ షాప్స్ అసోసియేషన్ అధ్యక్షులు నెక్కొండకు చెందిన రామారపు రాము ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నెక్కొండ పట్టణంలో మంగళవారం నిర్వహించిన అసోసియేషన్ సమావేశంలో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీ ఎన్నికల్లో అధ్యక్షులుగా రాము, మిగతా కమిటీ బాధ్యులను ఏకగ్రీవంగా ఎనుకున్నారు.కమిటి గౌరవ అధ్యక్షులుగా రామరపు వీరస్వామి, బండి రామస్వామి, ఉపాధ్యక్షులుగా రామారపు శ్రీమన్నారాయణ, రామారపు భద్రయ్య, ప్రధాన కార్యదర్శిగా బండి నరేష్, కోశాధికారిగా పోట్లపల్లి వీరస్వామి, కార్యదర్శులుగా పైండ్ల సురేష్, రాయరాకుల సాంబయ్య, ఆడిటర్లుగా రామారపు విజేందర్, రామారపు విజయ్, ముఖ్య సలహాదారులుగా పైండ్ల కుమారస్వామి, మునుకుంట్ల వెంకన్న, సభ్యులుగా రామారపు రమ, రామారపు యాకమ్మ, పొట్లపల్లి భరత్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షులు రాము మాట్లాడుతూ ప్రభుత్వం లాండ్రీ షాపులకు విద్యుత్ ఇస్త్రీ పెట్టెలను ఉచితంగా పంపిణీ చేయడంతోపాటు ప్రభుత్వ రుణాలను అందించి ఆర్థిక తోడ్పాటును అందించాలని కోరారు. తన ఎన్నికకు సహకరించిన అసోసియేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

## చినుకు పడితే కరెంట్ కట్ అంధకారంలో గ్రామాలు

### ఎవరు చెప్పుకోలో దిక్కుతోచని స్థితిలో ప్రజలు

**సెప్టెంబర్23 నెక్కొండ జనం సాక్షి,**నెక్కొండ మండల కేంద్రంలోని వర్షానికి విద్యుత్ కోత దసరా సెలవుల్లో అంధకారం
చినుకు పడితే చాలు విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా దసరా సెలవుల్లో పట్టణాల్లో ఉంటున్నవారు. దసరా పండుగ కోసం సొంత గ్రామాలకు వచ్చారు. ఈ సమయంలో సరైన విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో పండగ వాతావరణం మసకబారుతోంది.గ్రామాల్లోని చాలా ప్రాంతాల్లో విద్యుత్ కోతలు సర్వసాధారణంగా మారాయి. వాన పడితే చాలు, గంటల తరబడి కరెంటు ఉండడం లేదు. ఇది పండుగ కోసం వచ్చిన వారికి మరింత ఇబ్బందిగా మారింది. హాస్టల్స్ నుండి ఇంటికి వచ్చిన విద్యార్థులు, పిల్లాపాపలతో వచ్చిన కుటుంబాలు ఈ విద్యుత్ కోతల వల్ల రాత్రిపూట చీకట్లో గడపాల్సి వస్తోంది. అలాగే, సెలవుల్లో టీవీ చూడటం, సెల్‌ఫోన్‌లు ఛార్జింగ్ చేసుకోవడం వంటి చిన్న చిన్న పనులకు కూడా ఆటంకం కలుగుతోంది.విద్యుత్ శాఖ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని, చిన్నపాటిసమస్యలకే విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పండుగ రోజుల్లో కూడా ఈ సమస్య కొనసాగడం పట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై అధికారులు వెంటనే దృష్టి సారించి, విద్యుత్ సరఫరాను మెరుగుపర చాలని ప్రజలు కోరుతున్నారు. ప్రతి శనివారం విద్యుత్ మెయింటెనెన్స్ అని అధికారులు



చేస్తున్న విద్యుత్ మెయింటినెన్స్ ఏందో ప్రజలకు అర్థం కావడం ఆగ్రహ వ్యక్తం చేస్తున్నారు. ఎన్ని రోజులు విద్యుత్ మెయింటినెన్స్ పేరు మీద కాలయాన చేశారా లేక కోతలు విధించారని అని మండల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు విద్యుత్ కోతలు లేకుండా సరఫరా చేస్తారని ప్రజలు కోరుతున్నారు.

## పాలకుర్తిలో ఆర్బిఎఫ్ సంస్థ మాయాజాలం

### టాస్క్ ఫోర్స్ అదుపులో ఆర్బీఎఫ్ యాజమాని

**పాలకుర్తి, సెప్టెంబరు 23 (జనంసాక్షి)** గత కొంత కాలంగా మండల కేంద్ర ంగా నడుస్తున్న రియాల్టీ బిజినెస్ ఫెయి ర్ హెల్ప్ సిస్టం (అర్బీఎఫ్) యాజ మానిని టాస్కోర్స్ అధికారులు అదపులోకి తీసుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. సూర్యాపేట జిల్లాకు చెందిన తెప్పలి సైదులు మూడు సంవత్సరాల క్రితం పాలకుర్తిలో అర్బీఎఫ్ సంస్థను ఏర్పాటు చేసుకున్నాడు. అయితే ఇటీవల అర్బీఎఫ్ సంస్థ పేరు స్థానంలో (హెప్సీబా మార్కెటింగ్) అని బయట బోర్డును ఏర్పాటు చేశాడు. ఆ సంస్థలో సభ్యులుగా చేరే వ్యక్తి మొదట రూ. 6 వేలు చెల్లించాలి. ఈ డబ్బులు చెల్లించగానే రూ.2 వేల విలువ గల నిత్యవసర సరుకుల కిట్టును అందచేస్తాడు. రెండో నెలలో రూ.1 వేయి రూపాయలు చొప్పున 20 నెలలు ఇస్తామని ప్రజను నమ్మబలికాడు. దీంతో ఆ సంస్థలో వేలదిమంది సభ్యులుగా చేరారు. గత ఆరునెలల కాలంలో అ సంఖ్యలో పదివేలకు చేరినట్లు సమాచారం. ఇదే గాక ఒక్కో సభ్యుడు రూ.5 లక్షల నుంచి రూ. 1 కోటి యాభై లక్షలు వరకు చెల్లించి సభ్యులుగా చేరినట్లు అర్బిఎఫ్ సభ్యులు ప్రజలకు చెబుతూ ప్రజల చేత పెట్టుబడులు పెట్టించారు. కొద్దిమందికి ప్రతి నెల వారి అకౌంట్లలో డబ్బులు రావడంతో ఆత్యాశతో పేద ప్రజలు అప్పులు చేసి సొమ్ములు (బంగారం) కుదువ పెట్టి తెచ్చిన డబ్బులను అర్బిఎఫ్ లో పెట్టుబడులు పెట్టినట్లు తీవ్రమైన చర్చ జరుగుతుంది. సోమవారం రాత్రి ఈ సంస్థ యాజమానితో పాటు మరో ముగ్గరిని టాస్క్ ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నాట్లు సమాచారం. ఈ విషయం బయటకు పొక్కడంతో సంస్థలో పెట్టుబడులు పెట్టిన పేదలు ఆందోళన చెందుతున్నారు. గతంలోనూ ఈ యాజమాని చిట్టీల పేరుతో ప్రజలను మోసం చేసినట్లు అరోపణలు ఉన్నాయి. అర్బిఎఫ్ యాజమానితో పాటు ఏజంట్లుగా పని చేస్తున్న వారిపై కూడ చర్యలు తీసుకోవాలని బాధిత ప్రజలుకు న్యాయం చేయాలని, అధికారులు ఆదిశలోచర్యలుచేపట్టాలని ప్రజాసంఘాల నాయకులు కోరుతున్నారు.




## అనుమతులు లేని ఆసుపత్రులపై చర్యలు తీసుకుంటాం



**కాటారం సెప్టెంబర్ 23( జనం సాక్షి ):** కాటారం మండల కేంద్రంలోని ప్రైవేట్ ఆసుపత్రులను జయశంకర్ భూపాలపల్లి డి ఎం హెచ్ ఓ ఆకస్మిక తనిఖీ నిర్వహించినారు.ప్రభుత్వ అనుమతులు లేకుండా హాస్పిటల్స్ నిర్వహించవద్దని హెచ్చరించారు. ఆర్ఎంపి వైద్యం పేరిట ఆసుపత్రులను కొనసాగిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్ హెచ్చరించారు. నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నటువంటి సాయి హాస్పిటల్, శ్రీ బాలాజీ హాస్పిటల్స్ కు నోటీసులు జారీ చేశారు. తప్పనిసరిగా రిజిస్టర్ చేయిం చుకోవాలని లేని పక్షంలో కేసు నమోదు చేస్తామని తెలిపారు. కేవలం ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని లేని పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆర్ఎంపీ వైద్యులు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడొద్దు అన్నారు. అన్ని రకములైనటువంటి డాక్యుమెంట్లు కలిగి ఉండాలని, లింగ నిర్ధారణ పరీక్షలు ఎక్కడైనా చేసినట్లు సమాచారము తెలిస్తే తమకు సమాచారం అందించాలని సూచించారు. అనుమతి లేకుండా అబార్షన్లు చేయరాదని తెలిపారు. ఆసుపత్రులు రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలని క్వాలిఫైడ్ డాక్టర్లు మాత్రమే వైద్యం అందించాలని హెచ్చరించారు. లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుని ఆసుపత్రిని సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెఓ డాక్టర్ శ్రీదేవి, ఏం ఓ కాటారం డాక్టర్ మౌనిక, పిఓ డాక్టర్ సందీప్, డెమో శ్రీదేవి, డి డి ఎం మధు పాల్గొన్నారు.

## అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

**చిట్యాల /మొగుళ్లపల్లి సెప్టెంబర్ 23 (జనం సాక్షి)**దుర్గామాత అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి అమ్మవారిని వేడుకున్నారు.ఈమేరకు మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని సాంబశివ ఆలయంలో కొలువైన దుర్గామాత అమ్మవారిని ఆయన దర్శించుకున్నారు. అనంతరం ఆయన అమ్మవారికి పూజలు చేసి, మొక్కులను సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా మధుసూదనాచారి మాట్లాడారు. అమ్మవారి కృపాకటాక్షములతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, సుఖశాంతులతో, పాడి పంటలతో, పిల్లాపాపలతో కలకాలం నిండు నూరేళ్లు వర్ధిల్లాలని అమ్మవారిని వేడుకున్నట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు చదువు అన్నారెడ్డి, నాయకులు గుడిమల్ల అరికాంతపు శనిగరపు శ్రీను తదితరులున్నారు.



## సింగరేణి కార్మికుడి అకాల మరణంతో ఆర్థిక సహాయం అందజేసిన తోటి కార్మికులు



**భూపాలపల్లి, సెప్టెంబర్ 23 (జనం సాక్షి):**సింగరేణి కార్మికుడు అకాల మరణం తో ఆర్థిక సాయం అందించిన భూపాలపల్లి ఏరియా సింగరేణి కేటీకే 1 ఇంక్లైన్ గనిలో ట్రామర్ విధులు నిర్వహిస్తూ మరణించిన గండే సిద్ధార్థ కుటుంబానికి 2,23,000రూపాయల చెక్ ను గని మేనేజర్ తిరుపతి , వెల్ఫేర్ ఆఫీసర్ కిషోర్, ఐఎన్టియుసి యూనియన్ ఆధ్వర్యంలో, సిద్ధార్థ కుటుంబానికి చెక్ అందించారు. ఇప్పటివరకు సింగరేణిలో ఎక్కడ లేని విధంగా కేటీకే 1 ఇంక్లైన్ నందు గని నందు తమతో పనిచేసే తోటి కార్మికుడు అకాల మరణం చెందడంతో , వారి కుటుంబానికి అండగా ఉండేందుకు ఒక నెల వేతనం నుండి రెండు వందల రూపాయలు ఇవ్వడానికి ముందుకు వచ్చారు. ఇప్పటివరకు సొంతగా ఇలాంటి కార్యక్రమం సింగరేణిలో నిర్వహించలేదు , నిర్వహించి విజయవంతం చేసిన కార్మికులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గని మేనేజర్ తిరుపతి , వెల్ఫేర్ ఆఫీసర్ కిషోర్ , ఐ ఎన్ టి యు సి నాయకులు సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ రఘుపతి రెడ్డి , ఆర్గనైసింగ్ సెక్రటరీ కొంచర్ల రవి, బ్రాంచి కమిటీ నాయకులు కుడిదిలా రాయమల్లు, పిట్ సెక్రటరీ సోతుకు సమ్మయ్య, అసిస్టెంట్ పిట్ భారత శ్రీను, టెంపుల్ కమిటీ ఛైర్మెన్ శ్రావణ్ కార్మికులు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

## దివంగత నూకల నరేష్ రెడ్డి విగ్రహ ఆవిష్కరణ



**మరిపెడ సెప్టెంబర్ 23 (జనంసాక్షి):** మరిపెడ మండలంలో పురుషోత్తమాయగూడెంలో సీనియర్ నేత ప్రజల నాయకుడు దివంగత నూకల నరేష్ రెడ్డి ఆయన తనయులు అనిరుద్ రెడ్డి, అభినవ్ రెడ్డిలు నరేశ్ రెడ్డి ప్రధమ వర్ధంతి సందర్భంగా విగ్రహం ఏరువాక వ్యవసాయ క్షేత్రం లో ఏర్పాటు చేయగా విగ్రహం న్నీ సీనియర్ నేత మాజీ ఎంపీ రామసహాయం సురేందర్ రెడ్డి, ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా,తెలంగాణ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి ,ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే జాటో రామచంద్రనాయక్ పాల్గొని వారు మాట్లాడుతూ సందర్భంగా ఆపదంటే లేదంటూ సహాయం చేసి ప్రజలకు వెన్నంటే ప్రజా ఆదరణ పొంది రాజకీయ పదవులు లేకుండా రాజకీయంలో ఉన్నత ఉన్నత స్థాయిలో తనకంటూ ప్రత్యేక శైలిని ఏర్పరచుకొని ప్రజా ఆదరణ రాజకీయ నాయకుల అభిమానం తో నూకల నరేష్ రెడ్డి అంటే తెలియని వారు ఉండరని ఎన్నడూ ఏ పదవిని ఆశించకుండా కల్మషం లేకుండా అందరికీ సహాయం చేస్తూ తన వంతు కృషి చేస్తూ నాయకులను వెన్నంటే ఉండి ప్రతి ఒక్కరి గెలుపు కోసం కృషి చేస్తూ ఎదిగారని అలాంటి నూకల నరేష్ రెడ్డి హఠాత్తుగా మరణించడం అందరికీ తీరని లోటు అని వారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు రెడ్యా నాయక్, పెద్ది సుదర్శన్ రెడ్డి, శంకర్ నాయక్, జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్ నవీన్ రావు , కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు, నాయకులు అభిమానులు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## ఆత్మకూరులో చిన్నపిల్లల కోసం మెగా హెల్త్ క్యాంప్



**ఆత్మకూర్, సెప్టెంబర్ 23 (జనంసాక్షి):** ఆరు సంవత్సరాల వరకు బాల బాలికలకు ఉచిత మెగా హెల్త్ క్యాంప్ మంగళవారం ఆత్మకూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించారు. స్వస్థనారీశక్తి స్వశక్తి పరివార్ అభియాన్ లో భాగంగా, జిల్లా సంక్షేమ శాఖ అధికారుల ఆదేశాల మేరకు వైద్యాధికారి డాక్టర్ స్వాతి ఆధ్వర్యంలో క్యాంప్ నిర్వహించారు.క్యాంప్ కు ముఖ్య అతిథిగా జిల్లా సంక్షేమ అధికారి జయంతి హాజరై, పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపే ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నదని తెలిపారు. జబ్బు పడిన పిల్లలకు తక్షణ వైద్య సహాయం అందిస్తున్నామని, ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పాటులో ప్రభుత్వం కృషి చేస్తుందని ఆమె పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో పిహెచ్సి పరిధిలోని అంగన్వాడి కేంద్రాల నుంచి వచ్చిన బాల బాలికలకు డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు అందజేశారు. పాల్గొన్న వైద్యులు: గైనకాలజిస్ట్ డాక్టర్ అక్షయ బిందు, ఇ ఎన్ టీ డాక్టర్ శ్రావణ్, పిఎంఓ డాక్టర్ పుష్ప, పోషణ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ సుమలత, సూపర్వైజర్ ఉమాదేవి, హెల్త్ సూపర్వైజర్ రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పెద్దతూండ్లలో పోషన్ మహా కార్యక్రమం

- గర్భిణీ, బాలింతలకు పౌష్టికఆహారం పై అవగాహనా

**మల్హార్,సెప్టెంబర్23(జనంసాక్షి):** భూపాలపల్లి జిల్లా మాలహర్ రావు మండలంలోని పెద్దతుండ్ల గ్రామం లోని సెంటర్ అంగన్వాడీ కేంద్రం లో సిడిపివో ఆదేశాల మేరకు పోషన్ మహా కార్యక్రమం నిర్వహించమని సూపర్వైజర్ భాగ్య లక్ష్మి తెలిపారు.ఈ కార్యక్రమం లో భాగంగా గర్భిణీ లకు, బాలింతలకు పోషక ఆహారం గురించి వెయ్యి రోజుల ప్రాముఖ్యత గురించి అవగాహనా కల్పించారు. పోషక ఆహారం గురించి తల్లులతో ప్రతిజ్ఞ చేయించారు. ప్రీ స్కూల్ పిల్లల హాజరు శాతం పెంచాలి అని సూచించారు.ఈ కార్యక్రమం లో సూపర్ వైజర్ భాగ్యలక్ష్మి, అంగన్వాడీ టీచర్లు అన్నపూర్ణ, రమాదేవి, రజిత, సౌజన్య గర్భిణీ మహిళలు, బాలింతలు పాల్గొన్నారు.



## గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్ డైలీవేజ్ ఔట్ సోర్సింగ్ చేయొద్దు

- గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి కు వినతిపత్రం అందజేత

**ఏటూరునాగారం,సెప్టెంబర్ 23 (జనంసాక్షి):** గిరిజన ఆశ్రమ పాఠశాలలు హాస్టల్ వర్కర్ల నిరవధిక సమ్మె 12వ రోజు చేరింది. మేడారం సిఎం పర్యటన సందర్భంగా మేడారం వచ్చిన గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి సవ్యసాచి ఘోష్, అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డి లను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎండి దావూద్ మాట్లాడుతూ డైలీ వేజ్ వర్కర్లను అవుట్ సోర్సింగ్ వర్కర్లుగా ప్రభుత్వం ఫైల్ సిద్ధం చేసిందని అధికారులు చెబుతున్నారని అన్నారు. ఔట్ సోర్సింగ్ ను అంగీకరించే ప్రసక్తే లేదని అన్నారు. ఔట్ సోర్సింగ్ చేయడం వలన కార్మికులకు కేవలం 15,600 మాత్రమే వేతనం లభిస్తుందని కాంట్రాక్టర్ కమిషన్ జిఎస్టీ లతో కలిపి మొత్తం 21 వేల రూపాయలు ప్రభుత్వం ఔట్ర్సింగ్ ఏజెన్సీ లకు చెల్లిస్తుందని అన్నారు. ఔట్ సోర్సింగ్ చేసే బదులు నల్లగొండ జిల్లాలో 20 మంది వర్కర్లకు టైమ్ స్కేల్ ప్రకారం 19000 వేతనాలు చెల్లిస్తున్నారని అన్నారు. టైం స్కేల్ చేయడం వలన వర్కర్లకు 19 వేతనం లభిస్తుంది. ఔట్ సోర్సింగ్ వలన ప్రభుత్వం మీద అదనంగా పడే రెండు వేల రూపాయలు భారం తగ్గుతుందని అన్నారు. కావున మంత్రులు మరియు అధికారులు ఆలోచించి టైం స్కేల్ చేయడం మంచిదని అన్నారు. లేదంటే పాత పద్ధతి కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రమాద బీమా 10 లక్షల రూపాయలు ఇవ్వాలని, జీతంతో కూడిన వారాంతపు సెల వులు ఇవ్వాలని, రెండు జతల బట్టలు యూనిఫామ్, గుర్తింపు కార్డులు వెంటనే ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్రం ప్రభుత్వం వెంటనే స్పందించి వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వర్కర్స్ నాయకులు ఎం నాగలక్ష్మి, జి విజయలక్ష్మి, భాగ్యలక్ష్మి ,కమల, జయలక్ష్మి, న, రాజమ్మ లతో పాటు సుమారు 140 మంది పాల్గొన్నారు.



## వేధింపులకు గురిచేస్తున్న ఎమ్ఎల్ హెచ్ పిని వెనక్కి పంపాలి

**వరంగల్ ఎంజీఎం, సెప్టెంబర్ 23 (జనంసాక్షి):** వరంగల్ ఎంజీఎం లోని అర్బన్ ఫ్యామిలీ వెల్ఫేర్ సెంటర్ లో డిప్యూటేషన్ పై వచ్చిన మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ (ఎమ్ఎల్హెచ్పి) వేధింపులు భరించలేమని వెంటనే ఆమెను తన యధా స్థానానికి పంపాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు డీఎంహెచ్ఓ కార్యాలయం ముందు ధర్నా చేయడం జరిగింది.ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.యాదనాయక్ మాట్లాడుతూ... వరంగల్ జిల్లాలోని పర్వతగిరి మండలంలో గల చౌటపల్లి గ్రామ ఎమ్ ఎల్ హెచ్ పి డిప్యూటేషన్ పై వరంగల్ లోని ఎంజీఎం లో గల అర్బన్ ఫ్యామిలీ వెల్ఫేర్ సెంటర్ కు వచ్చి ఇక్కడ పనిచేస్తున్న ఆశాలను,ఏఎన్ఎం లను సాటి మహిళలని చూడకుండ ఆసుపత్రికి వచ్చే రోగుల ముందు సూటి పోటి మాటలతో,ద్వంద అర్థాలు వచ్చే విధంగా మాట్లాడుతూ, మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తుందని,ఫీల్డ్ డ్యూటీ లలో ఉంటున్న ఆశాలకు,ఏఎన్ఎం లకు ఫోన్లు చేసి ఎక్కడున్నారని అడగడం దానికి వారు ఫీల్డ్ లో ఉన్నామని చెబితే కూడ వినకుండ వెంటనే ఎంజీఎం కు రావాలని హుకుం జారీ చేస్తుందని,రావడంలో కొద్దిగా ఆలస్యం అయితే ఆశాలను,ఏఎన్ఎం లను పట్టుకొని మీకు తిన్నది అరగక పని పాట లేకుండా బజార్లలో పచార్లు చేస్తూ,ఇండల్లో పండుకొని డ్యూటీ చేస్తున్నామని చెప్పడానికి మీకు సిగ్గు లేదా అని,డ్యూటీలు చేసే మొఖలేనా మీవి అని,అసలు మీకు ఉద్యోగం ఎవరిచ్చారు,నేను తలుచుకుంటే మీ అందరి ఉద్యోగాలు పోతాయని పేషంట్ల ముందు అవమానకరంగా మాట్లాడడం సభ్య సమాజానికి సిగ్గుచేటని అన్నారు,20 సంవత్సరాలుగా పనిచేస్తున్న ఆశాలు, ఏఎన్ఎంలు గతంలో ఉన్న అందరు వైద్యాధికారులతో సఖ్యంగా పనిచేసి అధికారుల,రోగుల మెప్పు పొందారని,ఈ మధ్యకాలంలో వచ్చిన ఈ ఎం ఎల్ హెచ్ పి దగ్గర పని చేయలేమని ఆశాలు,ఏఎన్ఎంలు చెబుతున్నారంటే ఈవిడ గారి వేధింపులు ఎలా ఉన్నాయో సంబంధిత అధికారులు అర్థం చేసుకొని తన డిప్యూటేషన్ రద్దుచేసి తనను ఎంజిఎం నుండి వెంటనే పంపించాలని,లేనియెడల దశలవారీ ఆందోళన,పోరాటాలు చేస్తామని యాదనాయక్ తెలిపారు.ఈమె వేధింపుల గురించి ఈనెల 8వ తేదీన జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారికి గారికి ఆశాలు,ఏఎన్ఎంలు వినతి పత్రం ఇచ్చినప్పటి నుండి వేధింపులు మరింత ఎక్కువయ్యాయని తన దగ్గర మేము పనిచేయలేమని ఈరోజు ధర్నాలో పాల్గొన్న ఆశాలు,ఏఎన్ఎంలు స్పష్టం చేశారు.ధర్నా అనంతరం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ ధర్నా కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర కార్యదర్శి జె సుధాకర్,యూ ఎఫ్ డబ్ల్యూ సి సిబ్బంది ప్రేమలత, రాజసులోచన,కోమల,అనిత,పద్మ,కవిత, సంధ్య,నాజియా,రాణి, పాల్గొన్నారు.



## అభివృద్ధి పనుల నిర్మాణంలో పర్యావరణ అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ బ్యూరో,సెప్టెంబర్23 (జనంసాక్షి):** అభివృద్ధి పనుల నిర్మాణంలో పర్యావ రణ అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.మంగళవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని సమావేశ మం దిరంలో సంబంధిత శాఖల అధికా రులతో ఆమె జిల్లా సర్వే రిపోర్ట్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లాలో రానున్న రోజుల్లో చేపట్టబోయే వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ముందుగానే పర్యావరణ అనుమతులు తీసుకోవాలని అన్ని శాఖల అధికారులకు సూచించారు. ప్రాజెక్టులు, రోడ్లు, గనులు, నీటిపారుదల పనులు, అటవీ అభివృద్ధి, పంచాయతీరాజ్,రోడ్లు, భవనాలు వంటి శాఖల్లో చేపట్టే పనులకు అనుమతులు లభించిన వెంటనే నిర్మాణ పనులు వేగంగా ప్రారంభమవుతా యని,ఆలస్యం లేకుండా సకాలంలో పూర్తి చేసుకోవచ్చని తెలిపారు. అలాగే అనుమతుల సమస్యల వల్ల పనులు నిలిచిపోకుండా,ముందస్తుగానే ప్రణాళికలు సిద్ధం చేసుకుని సంబంధిత శాఖల మధ్య సమన్వయం పెంచుకోవాలని సూచిం చారు.సంబంధిత శాఖల అధికారు లు సమన్వయంతో పనిచేస్తే పనుల నిర్మాణా లు వేగవంతంగా పూర్తవుతాయని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో ఆర్డీవో రత్నకళ్యాణి,సిపిఓ జీవరత్నం, జిల్లా సర్వేరిపోర్ట్ కమిటీ సభ్యులు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాలకు సిరికొండ పరామర్శ

**టేకుమట్ల సెప్టెంబర్ జనంసాక్షి** టేకుమట్ల మండలంలోని పలు బాధిత కుటుంబాలను మంగళవారం ఎమ్మెల్సీ, శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి పరామర్శించారు. బూర్నపల్లి గ్రామానికి తెలంగాణ ఉద్యమకారుడు, స్పీకర్ అభిమాని, బిఆర్ఎస్ కార్మిక శాఖ మండల అధ్యక్షుడు నేరెళ్ల రామకృష్ణ గౌడ్ స్వప్న దంపతులు ఇటీవల ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదానికి గురిగాక వారిని పరామర్శించి ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే రామకృష్ణ తండ్రి, బూర్నపల్లి మాజీ సర్పంచ్ నేరెళ్ల చేరాలు అనారోగ్యంతో నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందగా అతడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. సర్పంచ్ అనంతరం, వెంకట్రావుపల్లి బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు మొండయ్య, టేకుమట్ల మాజీ ఉపసర్పంచ్ మచ్చ రాజయ్యలను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.

## టీపీసీసీ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ గా డాక్టర్ మడికొండ శ్రీను

**పరకాల, సెప్టెంబర్ 23 (జనంసాక్షి):** పరకాల పట్టణానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ మడికొండ శ్రీనివాస్ టిపిసిసి ఎస్సి సెల్ డిపార్ట్మెంట్ కమిటీలో వైస్ చైర్మెన్ గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా మడికొండ శీను స్థానిక శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి, టిపిసిసి మాజీ ఉపాధ్యక్షులు దొమ్మాటి సాంబయ్య లను మర్యాదపూర్వకంగా కలిశారు. పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి, టీపీసీసీ మాజీ ఉపాధ్యక్షులు దొమ్మాటి సాంబయ్య లకు కృతజ్ఞతలు తెలుపుతు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం అంకితభావంతో పని చేస్తానని తెలిపారు.

# వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రజా సంక్షేమం దిశగా చర్యలు

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**లక్షెట్టిపేట, సెప్టెంబర్ 23జనం సాక్షి**ప్రభుత్వం వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రజా సంక్షేమం దిశగా చర్యలు చేపడుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలో గల 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి ఆసుపత్రిలోని వార్డులు, ల్యాబ్, రిజిస్టర్లు, మందుల నిల్వలు, పరిసరాలను మండల తహసిల్దార్ దిలీప్ కుమార్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. ప్రభుత్వం వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో అవసరమైన వైద్యులు, ఇబ్బందిని నియమించి మందులను అందుబాటులో ఉంచి ప్రజల సంక్షేమం కొరకు తగు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ క్రమంలో వైద్యులు, సిబ్బంది విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఆసుపత్రి పరిధిలో కొనసాగుతున్న క్యాంటీన్, మార్చురీ గదుల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అనంతరం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి పాఠశాలలు కొనసాగుతున్న పనులను పరిశీలించారు. దసరా సెలవులు ముగిసి పాఠశాల ప్రారంభం లోపు పనులు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మున్సిపల్ కమిషనర్ విజయ్ కుమార్ తో కలిసి అమృత్ 2.0 పథకంలో నీటి ట్యాంకుల ద్వారా నిరంతరం త్రాగునీటిని అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, అంతర్గత రహదారులు, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని, నివాస ప్రాంతాలలో పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రతి ఇంటికి శుద్ధమైన త్రాగునీటిని సరఫరా చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. సీజనల్ వ్యాధుల నియంత్రణలో భాగంగా పాటించవలసిన జాగ్రత్తలపై ప్రజలకు వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆది కర్మయోగి అభియాన్ రెండవ రోజు శిక్షణ కార్యక్రమం



**సెప్టెంబర్ 23జనం సాక్షి**గ్రామస్థాయి అధికారులు గ్రామస్థాయిలో గ్రామ కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని ఆది కర్మయోగి అభియాన్ 2వ.రోజు శిక్షణ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి రవికుమార్ అటవీ శాఖ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ బుజ్జిబాబు,ఐసిడిఎస్ సూపర్వైజర్ కళావతి, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి శ్రీకాంత్,మిషన్ భగీరథ అధికారి దినేష్ వివిధ గ్రామస్థాయి అధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు . మంగళవారం గూడూరు మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివిధ శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామస్థాయి అధికారులు గ్రామస్థాయిలో గ్రామ కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని,ఇందుకోసం తమ తమ గ్రామాలలో గ్రామసభలు నిర్వహించుకుని,గ్రామ కమిటీల ద్వారా గ్రామ కార్యాచరణ ప్రణాళికను గ్రామ అవసరాలను దృష్టిలో పెట్టుకొని రూపొందించి,జిల్లా స్థాయి అధికారులకు పంపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గూడూరు మండలంలో ఆది కర్మయోగి అభయాన్ ద్వారా ఏర్పడిన 12 గ్రామాల గ్రామస్థాయి అధికారులు అందరూ పాల్గొన్నారు. వీరు గ్రామస్థాయిలో గ్రామ నడక కార్యక్రమాన్ని నిర్వహించాలని దీనికి సంబంధించి తగిన చర్యలు తీసుకోవాలని బ్లాక్ మాస్టర్ ట్రైనర్స్ సూచించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ఎంపీడీవో సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామస్థాయి అధికారులు అందరూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం తగిన విధంగా ప్రణాళికలు రూపొందించాలని అదేవిధంగా గ్రామపంచాయతీ కార్యదర్శులు కూడా ఈ కార్యక్రమంలో యాక్టివ్ గా పాల్గొనాలని సూచించారు.

# గంజాయితో జరిగే అనర్థంపై అవగాహన కల్పించండి



**ఆదిలాబాద్ ప్రతినిది. (జనంసాక్షి)బీ గంజాయి వల్ల**జరిగే అనర్థాన్ని ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చడానికి ప్రతి ఒక్క పోలీసు కృషి చేస్తూ ముందుకు సాగాలని పోలీసులకు సూచించారు. మంగళవారం సాయంత్రం నార్నూర్ పోలీస్ స్టేషన్ ను ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రానున్నది ఎన్నికల సమయం ప్రతి ఒక్క పోలీసు విధి నిర్వహణలో జాగ్రత్తగా అంటూ గ్రామస్థాయిలో విపిఓ విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని, గ్రామాలలో జరుగు అసాంఘిక కార్యకలాపాల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎలాంటి సమాచారమైన క్షణాల వ్యవధిలో చేరుకునేలా సమాచార వ్యవస్థను పటిష్టం చేసుకోవాలని సూచించారు. అదే విధంగా ప్రజలతో సత్సంబంధాలను మెరుగుపరుచుకోవాలని గ్రామాలను సందర్శిస్తూ యువతకు చదువు పట్ల, భవిష్యత్తు పట్ల అవగాహన కల్పించాలని సూచించారు. ఎలాంటి సమస్యలు ఉన్న వాటిని పరిష్కరించే దిశగా కృషి చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ వెంటనే సమస్య పరిష్కారం దిశగా సిబ్బందిని కేటాయించి తగు పరిష్కారం చూపించాలని తెలియజేశారు. పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించి ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఎలాంటి పెండింగ్ లేకుండా చూడాలని సూచించారు. దుర్గా నవరాత్రి ఉత్సవాలలో మండపాల వద్ద ఎలాంటి ఇవ్ టీజింగ్ జరగకుండా మహిళలకు అండ గా ఉండాలని ఎలాంటి అత్యవసర సమయంలోనైనా డయల్ 100 ద్వారా సమాచారం అందించాలని తెలియజేయాలన్నారు. వాహనాల తనిఖీ నిర్వహిస్తూ పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదాలు జరగకుండా పర్యవేక్షించాలని సూచించారు. కార్యక్రమంలో ఉట్నూర్ అదనపు ఎస్పీ కాజల్ సింగ్ ఐపీఎస్, నార్నూర్ సీఐ పి ప్రభాకర్, ఎస్సై కె అఖిల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సేవలను గుర్తించిన ఉపాధ్యాయులకు నేషనల్ టీచర్స్ ఎక్సలెన్స్ అవార్డుకుఎంపిక



**మహాదేవపూర్: సెప్టెంబర్ 23 (జనం సాక్షి ).**మహాదేవపూర్ బాలుర ఉన్నత పాఠశాలలో బయాలజీ టీచర్ బి ప్రభాకర్ రెడ్డి. మహాదేవపూర్ బాలికల ఉన్నత పాఠశాలలో ఫిజిక్స్ ఉపాధ్యాయులు మద్ద మధులకు పాఠశాలలో విద్యార్థులకు విద్య బోధన పట్ల వినుత రీతిలో బోధన చేస్తూ సర్కారు బడిలో విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందించినందున వారి సేవలను గుర్తించిన శారద ఎడ్యుకేషనల్ సొసైటీ వీరి ఇద్దరు ఉపాధ్యాయులను నేషనల్ టీచర్స్ ఎక్సలెన్స్ అవార్డుకు ఎంపిక కావడం జరిగిందని వారు తమ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి మడక మధు మాట్లాడుతూ. విద్యార్థుల్లో ఇన్నోవేటివ్ అంశాలపట్ల ఆసక్తి పెంచుతూ, వినూత్న రీతిలో బోధనచేస్తూ విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్రోల్మెంట్ పెంచేందుకు శతవిధాలుగా ప్రయత్నం చేస్తున్న సేవలను గుర్తించిన శారద ఎడ్యుకేషనల్ సొసైటీ వారు ఇద్దరి ఉపాధ్యాయులకు నేషనల్ టీచర్స్ ఎక్సలెన్స్ అవార్డుకు ఎంపికైనందున ఈ నెల 25న హైదరాబాద్ లో అవార్డులు ప్రధానంచేయనున్నారని తెలిపారు. మా సేవల్ని గుర్తించిన శారదా ఎడ్యుకేషనల్ సొసైటీకి ముందుగ కృతజ్ఞతలు. అలాగే అవార్డ్ అందుకోబోతున్న సందర్భముగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ఉపాధ్యాయినీలకు కృతజ్ఞతలు తెలుపుతున్నాం.

# దేశ ప్రధాని నరేంద్ర మోదీకి పటానికి పాలాభిషేకం



**నర్సంపేట సెప్టెంబర్ 23 ( జనం సాక్షి)** నర్సంపేట నియోజకవర్గం,నర్సంపేట పట్టణం వరంగల్ రోడ్ చౌరస్తా దగ్గర మన దేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ జి ఎస్ టి తగ్గింపు చేసిన సందర్భంగా పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ మరియు రూరల్ అధ్యక్షులు తనుగుల అంబేద్కర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పాలాభిషేక కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి. చిత్రా పటానికి పాలాభిషేకం చేశారు. ఆయన మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం పేదల, రైతుల, విద్యార్థుల, మధ్యతరగతి కుటుంబాల, ఎమ్మెస్ అందరి జీవితాన్ని సులభతరం చేయడానికి జీఎస్ టి 28% నుంచి 18%, 18% నుంచి 5%, 12% నుంచి 5% ..18% నుంచి 0% వరకు భారీ తగ్గింపులు చేసింది. ఇది నిజమైన పండుగ అన్నారు మహిళలు, గృహిణులు ఆనందంగా చెబుతున్నారు.. "ఇంటి ఖర్చులు తగ్గడం వల్ల పండుగలలో మరింత సంతోషం వ్యక్తపరుస్తున్నారు వ్యవసాయ యంత్రాలపై పన్ను తగ్గడం వల్ల ఖర్చులు తగ్గి, ఆదాయం పెరగనుంది. ఎప్పటిలాగే మోదీ ప్రభుత్వం రైతు స్నేహపూర్వక ప్రభుత్వం అని మరోసారి నిరూపించుకుందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులపై భారమయ్యే పన్నులు తగ్గించి, విద్య ఖర్చులు తక్కువ చేయబడింది. మధ్యతరగతి కుటుంబాల కలల వాహనాలు ఇప్పుడు మరింత అందుబాటులో ఉండేలా.. సామాన్యుడి కలల వాహనాలు ఇక మరింత తక్కువ ధరకు లభించనున్నాయి. ఇంటి సదుపాయాలు తక్కువ ధరలో అందేలా మోదీ ప్రభుత్వం మార్పులు చేసింది. ఆయన పేర్కొన్నారునీతి గల, నిజాయితీ గల మోదీ ప్రభుత్వంలో సామాన్య ప్రజలపై పన్నుల భారం తగ్గింది. కేంద్రమంతటా వినియోగదారులకుఉపశమనంకలిగించేలా నిర్ణయా లు తీసుకున్నారు. అన్నారుఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రాష్ట్ర ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయు లు,పార్ల మెంట్ కో కన్వీనర్ కట్ల రామ చంద్ర రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్,జిల్లా నాయకులు కునమల్లా పృథ్వీ, జిల్లా బి ఐ వై ఎమ్ నాయకులు అచ్చ దయాకర్, జూలూరి మనీష్,మాజీ కౌన్సిలర్ బోడ గోల్య ,సీనియర్ నాయకులు ,ముఖ్య నాయకులు,మండల, పట్టణ ప్రధాన కార్యదర్శు లు, ఉపాధ్యక్షులు, వివిధ మోర్చాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# కల్లు గీత కార్మికుల కు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఆమలు చేయాలి



**ములుగుప్రతినిధి,సెప్టెంబర్23(జనంసాక్షి).**50 సంవత్సరాలు నిండిన ప్రతి కల్లుగీత కార్మికునికి ఎటువంటి చరిత్ర లేకుండా వృత్తి పెన్షన్ తక్షణమే ఇవ్వాలని ప్రతిజ్ఞ కార్మికునికి టు వీలర్ బైక్ ఇవ్వా లని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంఘం కార్యాలయం లో తాటి రాజశేఖర్ గౌడ్ అధ్యక్షతన ముఖ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా ప్రధాన కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, ప్రభుత్వ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు 20 నెలలు దాటిన అమలు చేయకపోవడం చాలా దుర్మార్గమైన చర్య అన్నారు. ముఖ్యమంత్రి తక్షణమే పెండింగ్ లో ఉన్న ఎక్స్ గ్రేషియాల కు సంబంధించిన 13 కోట్ల రూపాయలు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 560 జీవో ప్రకారం జీవో ప్రకారం ప్రతి సొసైటీకి పది ఎకరాల భూమి ఇవ్వాలని పెరిగిన ఎక్స్ గ్రేషియా జీవో తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కల్లుగీత కార్మికుల సమస్యలపై ముఖ్యమంత్రి తక్షణమే చర్చించాలని శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. ఇప్పటికైనా గీత కార్మికులకు ఇచ్చిన హామీల అమలు చేయకపోతే పోరాటాలను ఉధృతం చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవి గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు చిక్కా అశోక్ గౌడ్, కన్నాయిగూడెం మండల ఉపాధ్యక్షులు తాటి లక్ష్యాలు గౌడ్, గుండెబోయిన శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.